بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9
సంచిక : 17
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

25 ఏప్రిల్ 2024 క్రీ, శ. 25 షహాదత్ 1403 హి, శ.
15 షవ్వాల్ 1445 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوا اسۡتَجِیۡبُوۡا لِلّٰہِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاکُمۡ لِمَا یُحۡیِیۡکُمۡ (سورۃ الانفال:25)

**అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.**
**( అల్అన్ఫాల్: 25)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఒక ప్రాపంచికుడు కూడ సఈర్‌లో బంధించ బడుతాడు. అతడు తపించిన కోరికలు ఎన్నడు తీరవు. కాని స్వచ్ఛమైన సంతోషం మాత్రం నిష్టాపరులకే దక్కుతుంది. వారి కోసం రెండు స్వర్గాలని అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు.**

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.

మానవుడు ఈ ప్రపంచంలో ఏమి కోరుకుంటున్నాడు? అని ఒక్కసారి ఆలోచించి చూడుము. మానవునికి ఈ ప్రపంచంలో సు:ఖము, సౌలభ్యం దొరకాలన్నదే అతని అతి పెద్ద కోరిక. ఇందుకోసం అల్లాహ్ తాలా ఒకే మార్గాన్ని నిర్ణయించాడు. ఆ మార్గం నిష్టాపరతతో కూడిన మార్గం. మరొక విధముగా చెప్పదలచినచో అది ఖుర్ఆన్ కరీం యొక్క మార్గం, లేదా ఆ మార్గాన్ని సిరాతే ముస్తఖీమ్ అని కూడ పిలువ వచ్చును.

అవిశ్వాసుల వద్దకూడ సిరి సంపదలు, ఆస్తులు ఉంటాయి. వారు వాటి ద్వార సు:ఖ సంతోషాలను, విలాసాలను పొందుతూ ఆనందిస్తుంటారు కదా అని ఎవరు భావించకండి. ఎందుకనగా ప్రాపంచిక దృష్టితో ఒక విధముగా చెప్పదలచినచో నీచమైన ప్రాపంచికతకు గురైన లేక ప్రపంచాన్నే సర్వముగా భావించు వారికే అవి సు:ఖమయమైనవిగా కనిపిస్తుంటాయి. కాని వాస్తవానికివారు ఒక తపనకు, ఒక దు:ఖానికి గురై ఉంటారు. మీరు కేవలం వారి ముఖ ఆనందాలను చూస్తున్నారు. కాని నేను మాత్రం వారి మనస్సును చూస్తున్నాను. వారు ఒక సఈర్, సలాసీల్ మరియు అఘ్లాల్‌లో బంధించబడ్డారు.వారిని గూర్చి ఇన్నా అఅతద్నా లిల్ కాఫిరీన సలాసిలా వ అఘ్లాలన్ వ్వ సఈరన్ (ద్దహర్:5) అనగా వారు పుణ్యమార్గాల వైపు రాలేరు, వారి దుర్బుద్ధి వలన అల్లాహ్ వారిని వదిలి వేయడంతో వారు చివరికి జంతువులు, పశువుల కంటే హీనమైన దుర్గంధపు జీవితాన్ని జీవిస్తుంటారు. వారు ఎల్లప్పుడు ప్రాపంచికతనే చూస్తుంటారు. ఫలితముగా భూమిపై పడుతూనే ఉంటారు. ఆపై వారి మనస్సులోలోపల ఒక ఈర్ష్య, నిస్సహాయత వలన కోపం రగులుతుంది. ఒకవేళ ధనములో తగ్గుదల వచ్చినచో దానిని సంపాదించుటకు ప్రణాళికలు వేస్తారు, అందులో విజయం లభించనిచో ఇంకా క్రుంగికుశించి పోతుంటారు. కొన్ని సందర్భాలలో వారు తమను తాము అదుపు చేసుకోలేక, పిచ్చివారిగా మారిపోతుంటారు. లేదా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉంటారు. అధర్మికుడు సఈర్ రహితముగా ఉండలేడు. అందుకే ఏ మనశ్శాంతి, సు:ఖ సంతోషాల కోసం వారు తపనపడుతారో ఆ మనశ్శాంతి, సు:ఖ సంతోషాలు వారికి దక్కవు. ఒక త్రాగుబోతు ఒకసారి త్రాగిన తరువాత మళ్ళి మళ్ళి త్రాగాడానికి ప్రయత్నించినట్లు, పరితపించినట్లుగానే ఒక ప్రాపంచికుడు కూడ సఈర్‌లో బంధించ బడుతాడు. అతడు తపించిన కోరికలు ఎన్నడు తీరవు. కాని స్వచ్ఛమైన సంతోషం మాత్రం నిష్టాపరులకే దక్కుతుంది. వారి కోసం రెండు స్వర్గాలని అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు.

**మానవులు ఏ కాలంలోనైన ఈ భూమి మీద జీవించిన కూడ వారి ఆత్మలన్నియు ఏకం చేయబడుతాయి. అప్పుడు ప్రతీకాలపు ప్రవక్త ను వారి ముందుకు తీసుకరావడం జరుగు తుంది. వారు తమ జాతిని గూర్చి సాక్ష్యాన్ని ఇస్తారు.**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఖలీఫా అయినా తరువాత వారు ఇలా అన్నారు. “ నా కుటుంబ సభ్యులకు తిండి పెట్టలేని వృత్తిని నేనే చేసేవాడిని కాదనే విషయం నా జాతి ప్రజలందరికి తెలును. కాని ఇప్పుడు నేను ముసల్మానుల ఉన్నతికి చెందిన కార్యక్రమానికి బాధ్యుడనైనాను. కావున ఇకపై అబూబకర్ కుటుంబ సభ్యులు బైతుల్మాల్ నుండి జీవనభృతిని పొందెదరు. బదులుగా (అబూబకర్) ముసల్మానుల కొరకు అట్టి ధనముతో వ్యాపారం నిర్వహించును. (వ్యాపారం ద్వారా వారి సంపదను రెట్టింపు చేయును.

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్ వారి పనులు వారే చేసుకునేవారు. వారి నుండి చెమట వాసన వచ్చేది. అప్పుడు వారితో ‘‘ మీరు స్నానం చేసుకొని వచ్చినచో బాగుండేది’’ అని అనేవారు. (బుఖారి సంపుటి 4, కితాబుల్ బియూఉ ప్రచురణ 2008, ఖాదియాన్)

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ అధ్యాయపు 85 వ సూక్తి **వయౌమ నబ్అసు మిన్ కుల్లి ఉమ్మతిన్ షహీదన్ సుమ్మ లా యూజను లిల్లజీన కఫరూ వలా హుం యుస్తఅతబూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

అనుమతించబడినప్పుడే సిఫారిస్సులు చేయబడును అనే విషయం ఖుర్ఆన్ మరియు హదీస్‌ల ద్వారా స్పష్టముగా తెలుస్తుంది. ఖుర్ఆన్‌కరీంలో అల్లాహ్ తాలా “వలా తన్ఫఉ ష్షఫాఅతు ఇందహూ ఇల్లా లిమన్ అజినలహు (సబా: విభాగం 3) అనగా అల్లాహ్ తాలా అనుమతించిన వారి కొరకే చేయబడినట్టి సిఫారిస్సు వారికి ప్రయోజనాన్ని కల్గించును అని” తెలిపాడు. అదే విధముగా యూనూస్ అధ్యాయపు 1వ విభాగం మరియు తాహా అధ్యాయపు 6వ విభాగంలో కూడ ఈ విషయాన్ని గూర్చిన అంశం గలదు. బఖ్రాహ్ అధ్యాయపు 34వ విభాగంలో కూడ ఈ అంశమే గలదు. హదీస్‌లలో కూడ సిఫారిస్సు కొరకు అనుమతి అనే పదాన్ని వాడడం జరిగింది. మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5, పుట 43లో హజ్రత్ అబూబకర్ రజి కథనము గలదు. నుమ్మ యుజను లిల్ మలాఇకతిహి వన్నబియ్యీన వ ష్షుహదాఇ అన్ యష్ఫఊ అనగా దేవదూతలు, ప్రవక్తలు, అమరులకు అల్లాహ్ తాలా సిఫారిస్సు చేయు భాగ్యాన్ని కల్పించును.

ఖుర్ఆన్‌కరీంలోని మరొక అర్థం కూడ అనుమతి అని తెల్పుచున్నది. అల్ ముర్సలాత్ అధ్యాయంలో “ వలా యుజన లహుం ఫ యఅతజిరూన అనగా అవిశ్వాసులకు కారణాలు చెప్పుకోవడానికి కూడ అవకాశం లభించదు. అనగా వారు తమ అసలు కారణాలను చెప్పుకొని తద్వారా ప్రయోజనాన్ని పొందు ఎలాంటి అవకాశాన్ని వారికి కల్పించబడదు. ” అని గలదు.

ప్రళయదినమున ప్రవక్తలు సాక్షులుగా నిలుస్తారు అని చెప్పబడిన విషయానికి నాదృష్టిలో అర్థమేమనగా, ప్రవక్తల సాక్ష్యమనగా వారి ఆదర్శవంతమైన నడవడిక. దైవ గ్రంథము మాపై ఈ ప్రభావాన్ని చూపింది అని వారు తమ నడవడికను చూపుతారు. అంతేగాకా ఆ బోధనలను అనుసరించడం వలన తమకు అల్లాహ్ సాన్నిహిత్యం లభించదని, ఫలితముగా ఎక్కడి నుండో ఈ స్థాయికి చేరుకున్నామని కూడ వారు తెలుపుతారు. అప్పుడు అల్లాహ్ తాలా మా దైవగ్రంథ వైభవం వలన ఆధ్యాత్మిక శక్తులు పొంది మా ప్రవక్తలు ఇంతటి అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. కాని మీరు మాత్రం మా దైవ గ్రంథాన్ని వ్యతిరేకిస్తూ మీ స్థాయి నుండి ఇంకా క్రిందికి ఎంతగా దిగజారిపోయారో చూడండిఅని అల్లాహ్ తాలా అవిశ్వాసులను ఇంకా అవమానిస్తాడు.

ప్రతి ప్రవక్త దైవ గ్రంథ ఫలితానికి ఆచరణాత్మక ఉదాహరణగా నిలుస్తాడు. ఈ కారణం వలనే ప్రవక్త లేకుండా దైవ గ్రంథం రాదు. ప్రవక్త ద్వారానే దైవ గ్రంథ గొప్పతనం తెలుస్తుంది. అట్టి గ్రంథం ద్వారా ప్రవక్త ఘనతకూడ తెలుస్తుంది.
(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట214).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు కూడ నేను ఉహుద్ యుద్ధానికి సంబంధించిన మరిన్ని వివరాలను ప్రస్తావించడం కొనసాగిస్తాను. ఇంతకు ముందు చెప్పినట్లుగా, పర్వత మార్గం ఖాళీ చేయబడినందున, అవిశ్వాసులు వెనుక నుండి దాడి చేసి యుద్ధ ఫలితాన్ని తారుమారు చేశారు. శత్రువుల దాడి చాలా ప్రమాదకరమైనది.

"అవాతిక్" అనే పదం ఇక్కడ ప్రస్తావించబడింది. "అవాతిక్" అనేది "అతికా" యొక్క బహువచనం మరియు పూర్వీకులలో 'అతికా' పేరుతో ఒకరి కంటే ఎక్కువ మంది స్త్రీలు ఉన్నారు, అంటే హుజూర్ (స) యొక్క తల్లి మరియు తండ్రి తరపు అమ్మమ్మలు.

ఎవరైతే ఆ ప్రవక్త ఆజ్ఞకు విరుద్ధంగా నడుచుకున్నారో వారు " ఎక్కడ అల్లాహ్ తాలా నుండి ఎలాంటి ఆపద వస్తుందో లేదా ఎలాంటి ఘోరమైన శిక్ష పడుతుందో అని జాగ్రత్త వహించి ఉండవలసింది. " ఇది ఆ సూక్తి యొక్క అర్థం. మరల ఇలా వారు రజి వ్రాసారు. "అందువల్ల, ఉహుద్ యుద్ధంలో హుజూర్ (స) యొక్క ఆజ్ఞను ఉల్లంఘించినందున, ముస్లిం సైన్యానికి ఎంత హాని జరిగిందో గమనించండి.

మహా ప్రవక్త (స) తన స్థానంలో దృఢ నిశ్చయంతో ఉన్నారని మరియు ఒక్క అడుగు కూడా వెనక్కి తగ్గలేదని పేర్కొనబడింది. నిజానికి, హుజూర్ (స) శత్రువులతో పోరాడుతూనే ఉన్నారు మరియు తన విల్లుతో వారిపై బాణాలు ప్రయోగించారు.

ఇప్పుడు నేను ముందుగా మన జమాత్ సేవకుడు, మన దీర్ఘకాల మిషనరీలలో ఒకరైన డాక్టర్ జలాల్ షామ్స్ యొక్క మంచి లక్షణాలను చెప్పాలను కుంటున్నాను. నేను నిన్న అతని అంత్యక్రియల ప్రార్థనను చదివించాను, కాని నేటి శుక్రవారం ప్రసంగంలో కూడా అతని గురించి కొన్ని విషయాలు ప్రస్తావించాలను కుంటున్నాను. అతను చాలా సమర్థుడు, తెలివైనవాడు, సరళమైన మరియు నమ్మకమైన జీవిత భక్తుడు. అతను ఇటీవల 79 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

ప్రస్తావించబడిన వారిలో అనగా మరణించిన మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు, వారి పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను నేను తరువాత చదివిస్తాను. వారిలో మొదటి వ్యక్తి ముహమ్మద్ ఇబ్రహీం భాంబ్రి సాహిబ్. అతను 106 సంవత్సరాల వయస్సులో కొద్ది రోజుల క్రితం మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 29 డిసంబర్ 2023 ( 29 ఫతహ్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు కూడ నేను ఉహుద్ యుద్ధానికి సంబంధించిన మరిన్ని వివరాలను ప్రస్తావించడం కొనసాగిస్తాను. ఇంతకు ముందు చెప్పినట్లుగా, పర్వత మార్గం ఖాళీ చేయబడినందున, అవిశ్వాసులు వెనుక నుండి దాడి చేసి యుద్ధ ఫలితాన్ని తారుమారు చేశారు. శత్రువుల దాడి చాలా ప్రమాదకరమైనది. ఆ సమయంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సంకల్పం, ధైర్యం మరియు పరాక్రమం యొక్క స్థితి ఏమిటి? వంటివాటికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా నమోదు చేయబడ్డాయి. యుద్ధం యొక్క ఫలితం పల్టీలు కొట్టినప్పుడు, గందరగోళం, భయాందోళన మరియు నిరాశ కారణంగా సహచరులు తిరిగి ఏకం కాలేకపోయారు. అయితే ఈ భయాందోళనలు మరియు గందరగోళ సమయంలో, అన్ని వైపుల నుండి శత్రువులచే చుట్టుముట్టబడినప్పటికీ, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృఢంగా మరియు స్థిరంగా తన స్థానాన్ని నిలబెట్టారు. భయాందోళనతో సహచరులు అన్ని దిశలకు చెదరగొట్టడాన్ని చూసి, మహా ప్రవక్త నిరంతరం ఇలా పిలిచారు: "ఓ ఫలానా! నా వైపుకు రా, ఓ ఫలాన, నా వైపు రా. నేను అల్లాహ్ యొక్క ప్రవక్తను!" అప్పటికే హుజూర్(స)పై నలువైపుల నుండి బాణాల వర్షం కురుస్తూనే ఉంది. ఒక కథనంలో ఈ విధముగా గలదు. హుజూర్ (స) బిగ్గరగా ఇలా ప్రకటించారు:

అనన్నబియ్యు లా కజిబ్ , అనా ఇబ్ను అబ్దుల్ ముత్తలిబ్, అనా ఇబ్నుల్ అవాతిక్.

"నేను ప్రవక్తను, ఇది అబద్ధం కాదు. నేను అబ్దుల్ ముత్తలిబ్ కొడుకుని. నేను అవాతిక్ కొడుకుని. సాధారణముగా కథనాలు మరియు జీవిత చరిత్ర పుస్తకాలలో, హునైన్ యుద్ధంలో హుజూర్ (స) ఈ మాటలు చెప్పారని పొందుపర్చబడింది. ఏది ఏమైనప్పటికీ, హుజూర్ (స) ఉహుద్ యుద్ధం మరియు హునైన్ సమయంలో కూడా ఈ విధమైన మాటలను పలికే అవకాశం ఉంది. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పేజి 310, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహరూత్)

"అవాతిక్" అనే పదం ఇక్కడ ప్రస్తావించబడింది. "అవాతిక్" అనేది "అతికా" యొక్క బహువచనం మరియు పూర్వీకులలో 'అతికా' పేరుతో ఒకరి కంటే ఎక్కువ మంది స్త్రీలు ఉన్నారు, అంటే హుజూర్ (స) యొక్క తల్లి మరియు తండ్రి తరపు అమ్మమ్మలు. ఒకరు అబ్ద్ మనాఫ్ తల్లి అతికా బింత్ హిలాల్. రెండవ వ్యక్తి హాషిమ్ బిన్ అబ్ద్ మనాఫ్ తల్లి అతికా బింత్ముర్రా, మూడవ వ్యక్తి అతికా బింత్ ఔకిస్, వహాబ్ తల్లి, అంటే హజ్రత్ అమీనా తండ్రి తల్లి. ఒక కథనం ప్రకారం, తొమ్మిది మంది స్త్రీలు ఉన్నారు. వారిలో ముగ్గురు బను సులైమ్‌కు చెందినవారు మరియు ఆరుగురు ఇతర తెగలకు చెందినవారు. వారందరూ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పూర్వీకులకు చెందినవారు. (లుఘత్ అల్-హదీత్, వాల్యూం. 3, పేజి. 97, నుమాని కుతుబ్ ఖానా, లాహోర్)

ఈ సంఘటనను వివరిస్తూ, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఇలా వ్రాశారు:"అబ్దుల్లా బిన్ జుబైర్ రజి యొక్క సహచరులు విజయం లభించిన దృశ్యాన్ని చూసినప్పుడు, వారు తమ అమీర్, అబ్దుల్లాతో ఇలా అన్నారు, 'ఇప్పుడు విజయం లభించింది మరియు ముస్లింలు యుద్ధ సంపదను సేకరిస్తున్నారు. మమ్మల్ని కూడా సైన్యంలో చేరడానికి అనుమతించండి. అందుకు అబ్దుల్లాహ్ రజి వారిని నిగ్రహించి, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కఠినమైన ఆదేశాన్ని వారికి గుర్తుచేసాడు, కాని వారు విజయానందంలో అజాగ్రత్తగా ఉన్నారు. అందువల్ల వారు ఆ హెచ్చరికలను పట్టించుకోలేదు, పైగా వారి స్థానాలను విడిచిపెట్టారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశమేమనగా, పూర్తి స్థాయిలో విజయం లభించేంత వరకు పర్వత మార్గాన్ని ఖాళీగా ఉంచకూడదు. కావున ఇప్పుడు విజయం లభించినందున,

ముందుకు సాగడంలో తప్పు లేదు. అని సాకులు చెప్పారు. ఫలితముగా పర్వత మార్గాన్ని సురక్షితంగా ఉంచడానికి 'అబ్దుల్లా బిన్ జుబైర్ రజి మరియు ఐదుగురు లేదా ఏడుగురు సహచరులు తప్ప ఎవరూ లేరు. ఖలీద్ బిన్ వలీద్ యొక్క దూరదృష్టి దూరం నుండి పర్వత కనుమను చూసింది, అతను అది ఖాళీ మైదానంగా ఉండడాన్ని గుర్తించాడు, దానిపై అతను త్వరగా తన అశ్వదళంను సేకరించి వెంటనే దాని వైపుకు వెళ్లాడు. అతని వెనుక, ఇక్రమా బిన్ అబూ జహ్ల్ కూడా శరవేగంతో మిగిలి ఉన్న వారిని తీసుకొని త్వరగా అక్కడికి చేరుకున్నాడు. ఈ రెండు దళాలు తక్షణమే 'అబ్దుల్లా బిన్ జుబైర్ రజి మరియు అతని పక్షాన నిలబడి ముస్లిం సైన్యంపై అకస్మాత్తుగా దాడి చేసి ఆ కొద్దిమంది సహచరులను హతమార్చినారు. తమ గెలుపు ఖచ్చితమని భావించి, అజాగ్రతలో చెల్లాచెదురైన ముస్లింలు ఈ ఆకస్మిక దుర్ఘటనతో కంగుతిన్నారు. అయినప్పటికీ, వారు తమను తాము తిరిగి సర్దుకోగలిగారు మరియు అవిశ్వాసుల ఇట్టి దాడిని నిరోధించడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంలో, ఒక మోసపూరిత శత్రువు ఇలా అరిచాడు, 'ఓ ముస్లింలారా! అవిశ్వాసులు మన ముందు నుంచి కూడా దాడికి దిగారు!' (అంటే అక్కడి నుంచి కూడా దాడి జరిగింది). అవాక్కయిన ముస్లిములు మళ్ళి మడమ తిప్పి అయోమయ స్థితిలో ఏ మాత్రం ఆలోచించకుండా తమ తమ మనుషులపై ఖడ్గాలను దూయడం మొదలుపెట్టారు. "మరోవైపు, మక్కా నుండి వచ్చిన ధైర్యవంతురాలైన అమ్రా బిన్త్ అల్కమా ఈ దృశ్యాన్ని చూసినప్పుడు, ఆమె వెంటనే ముందుకు సాగి, ఇప్పటివరకు దుమ్ములో పడి ఉన్న ఖురైష్ జెండాను పట్టుకుని, గాలిలోకి లేపింది. . దీనిని చూసిన తరువాత, ఖురైష్ యొక్క ఛిద్రమైన సైన్యం మరోసారి పుంజుకుంది, మరియు ఈ విధంగా, ముస్లింలు నాలుగు వైపుల నుండి శత్రువులచే పూర్తిగా ముట్టడించబడ్డారు. ముస్లిం సైన్యంలో భయంకరమైన భయాందోళనలు చెలరేగాయి." ఇంతకుముందు ఇంత వరకు ప్రస్తావించబడింది. వారు ఎలా తిరిగి సమూహమయ్యారు?, దాడి ఎలా ప్రారంభించబడింది? మరియు జెండాను ఎవరు ఎత్తినారు?. అయినప్పటికీ, ఇంకా వారు ఇలా పేర్కొన్నారు: "ఒక ఎత్తైన ప్రదేశం నుండి ఈ దృశ్యాన్ని చూసిన ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలను పదే పదే పిలిచారు, కాని హుజూర్ (స) గొంతు, పిలుపులు అట్టి గందరగోళం కారణంగా అందరి వరకు చేరలేక పోయింది.

ఇదంతా చాలా తక్కువ సమయంలోనే జరిగిందని, చాలా మంది ముస్లింలు దిక్కుతోచని స్థితికి చేరుకున్నారని, ఆ స్థితిలోనే ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని మిత్రుడు, శత్రువుల మధ్య ఎలాంటి భేదం లేకుండపోయిందని చరిత్రకారులు రాశారు.

అందుకని, కొంతమంది ముస్లింలు ఇతర ముస్లింల చేతిలో గాయపడ్డారు మరియు (మునుపటి ఉపన్యాసంలో పేర్కొన్నట్లుగా) హుజైఫాహ్ రజి తండ్రి యమాన్ రజి కూడా ముస్లింలచే ప్రమాదవశాత్తు అమరుడయ్యాడు. ఆ సమయంలో, హుజైఫా రజి సమీపంలో ఉన్నాడు. అతను ఇలా అనడం కొనసాగించాడు, 'ఓ ముస్లింలారా! అతడు నా తండ్రి, కానీ ఆ సమయంలో, ఎవరు శ్రద్ధ వహిస్తారు? తరువాత, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింల తరపున యమాన రజి హత్యా పరిహారంను చెల్లించాలని భావించారు, కానీ హుజైఫా రజి అంగీకరించడానికి నిరాకరించారు మరియు 'నేను నా తండ్రి హత్యా పరిహారం విషయంలో ముస్లింలను క్షమించాను' అని చెప్పాడు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 491-492)

ఈ సంఘటనను వివరిస్తూ, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా పేర్కొన్నారు: "ఉహద్ యుద్ధంలో హుజూర్ (స) గాయపడడను ఒక చీకటి మరియు ప్రమాదకరమైన క్షణంగా పేర్కొనవచ్చును. ముస్లిం సైన్యం యొక్క విజయం ఓటమిగా మారిన సంఘటనలు జరిగాయి. ఈ యుద్ధ సమయంలో, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులలో కొందరిని ఎన్నుకొని వారిని పర్వత మార్గంలో నియమించారు. యుద్ధం యొక్క ఫలితం ఎలా ఉన్నా ఈ పర్వత మార్గాన్ని విడిచిపెట్టవద్దని హుజూర్ (స) వారికి సూచించారు. అవిశ్వాసుల సైన్యం చెల్లాచెదురై పారిపోయినప్పుడు, ఈ సహచరులు పొరపాటున అక్కడ ఉండిపోవడం వల్ల ప్రయోజనం లేదని, వారు కూడా వెళ్లి పోరాటంలో పాల్గొనాలని తప్పు నిర్ణయం తీసుకున్నారు. పర్వత మార్గాన్ని విడిచిపెట్టవద్దని వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖచ్చితంగా సూచించారని వారి నాయకుడు వారికి గుర్తు చేయగా, అయితే వారు ఇలా సమాధానమిచ్చారు, 'యుద్ధంలో గెలిచినప్పుడు కూడా మనం అక్కడే ఉండాలని హుజూర్ (స) ఉద్దేశ్యం కాదు. యుద్ధం జరుగుతున్నంత సమయం మాత్రమే ఇక్కడ ఉండాలనేది హుజూర్ (స) సూచనల అర్థం. కానీ ఇప్పుడు మనం విజయం సాధించాము, శత్రువులు పారిపోతున్నారు, మనం కూడా పోరాటంలో పాల్గొని కొంత దైవానుగ్రహంను పొందేందుకు ప్రయత్నించాలి.' ఆపై వారు పర్వత మార్గాన్ని పర్యవేక్షించకుండా వదిలేశారు."ఆ సమయంలో ఇంకా ముస్లింగా మారని హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ ఉన్నాడు. అతడు చాలా పదునైన కన్ను ఉన్న యువకుడు. అతను తన సైన్యం పారిపోవడాన్ని చూసినప్పుడు, అతను వెనక్కి తిరిగి చూసాడు , ఆ సమయంలో పర్వత మార్గం ఖాళీగా కనిపించింది. ఇది చూసి వెనక్కి తిరిగి ముస్లింలపై వెనుక నుంచి దాడి చేశాడు. ఈ దాడి ముస్లింలకు పూర్తిగా ఊహించనిది కావడంతో, వారు పూర్తిగా షాక్‌కు గురయ్యారు మరియు చెల్లాచెదురైన ఫలితంగా, వారు శత్రువును విజయవంతంగా ఎదుర్కోలేకపోయారు.

(తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 9, పేజీలు. 76-77)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి సూరా నూర్ యొక్క 64వ సూక్తి వ్యాఖ్యానంలో ఈ సంఘటనను ప్రస్తావిస్తూ, ఇలా పేర్కొన్నారు: ' ఎవరైతే ఆ ప్రవక్త ఆజ్ఞకు విరుద్ధంగా నడుచుకున్నారో వారు " ఎక్కడ అల్లాహ్ తాలా నుండి ఎలాంటి ఆపద వస్తుందో లేదా ఎలాంటి ఘోరమైన శిక్ష పడుతుందో అని జాగ్రత్త వహించి ఉండవలసింది. " ఇది ఆ సూక్తి యొక్క అర్థం. మరల ఇలా వారు రజి వ్రాసారు. "అందువల్ల, ఉహుద్ యుద్ధంలో హుజూర్ (స) యొక్క ఆజ్ఞను ఉల్లంఘించినందున, ముస్లిం సైన్యానికి ఎంత హాని జరిగిందో గమనించండి,

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం 50 మందిని పర్వత మార్గాన్ని కాపాడటానికి నియమించారు. ఈ పర్వత కనుమ చాలా ముఖ్యమైనది. హుజూర్ (స) వారి నాయకుడైన అబ్దుల్లా బిన్ జుబైర్ అన్సారీని పిలిచి, 'మేము చంపబడినా లేదా గెలిచినా, మీరు ఈ పర్వత మార్గాన్ని విడిచిపెట్టకూడదు అని ఖచ్చితమైన ఆదేశాలను ఇచ్చారు. అయితే, అవిశ్వాసులు ఓడిపోయినప్పుడు మరియు ముస్లింలు వారిని వెంబడిస్తున్నప్పుడు, పర్వత కనుమను కాపాడటానికి నియమించబడిన సైనికులు తమ నాయకునితో, 'మనకు ఇప్పుడు విజయం లభించింది. కావున మనము ఇక్కడ ఉండటంలో అర్థం లేదు. కాబట్టి జిహాద్‌లో పాల్గొనడం వల్ల కలిగే అనుగ్రహాన్ని పొందేందుకు మమ్మల్ని అనుమతించండి. అని విన్నవించుకున్నారు. అందుకు వారి నాయకుడు వారితో మనం 'మహా ప్రవక్త (స) ఆజ్ఞకు విరుద్ధంగా వెళ్లవద్దు. మనం గెలిచినా, ఓడినా ఈ పర్వత మార్గాన్ని విడిచిపెట్టబోమని ప్రవక్త చెప్పారు. కాబట్టి నేను మిమ్మల్ని వెళ్ళడానికి అనుమతించలేను అని అన్నారు.'

"వారు ఇలా సమాధానమిచ్చారు, 'విజయం సాధించిన తర్వాత మేము కదలకూడదనేది ప్రవక్త యొక్క ఉద్దేశ్యం కాదు. విషయాన్ని నొక్కి చెప్పడానికే ఇలా అన్నారు. కానీ ఇప్పుడు విజయం లభించింది కాబట్టి, ఇక్కడ మనకు కర్తవ్యమేమీ లేదు.' కాబట్టి వారు అల్లాహ్ ప్రవక్త ఆజ్ఞపై తమ అభిప్రాయానికి ప్రాధాన్యతనిచ్చి, పర్వత మార్గాన్ని విడిచిపెట్టారు. వారి నాయకుడు మరియు కొంతమంది సైనికులు మాత్రమే మిగిలారు. అవిశ్వాసుల సైన్యం పారిపోతున్నప్పుడు, ఖలీద్ బిన్ వలీద్ వెనక్కి తిరిగి చూసాడు మరియు పర్వత మార్గంలో కాపలా లేకుండా ఉన్నట్లు గుర్తించాడు. అతను అమర్ బిన్ ఆస్‌ను పిలిచాడు - వారిద్దరూ ఇంకా ఇస్లాంను అంగీకరించలేదు - మరియు 'చూడండి, ఇది సరైన అవకాశం. రండి, మనం వెనక్కి తిరిగి ముస్లిం సైన్యంపై దాడి చేద్దాం. అన్నాడు' అందుకే, ఇద్దరు నాయకులు పారిపోతున్న తమ సైన్యాన్ని సేకరించి, ముస్లిం సైన్యం యొక్క పార్శ్వాన్ని కత్తిరించి పర్వతాన్ని అధిరోహించారు. మిగిలి ఉన్న కొద్దిమంది ముస్లింలు వారికి సరిపోలలేదు మరియు శత్రువులు వారిని ముక్కలు చేశారు. తర్వాత ముస్లిం సైన్యంపై వెనుక నుంచి దాడి చేశారు. శత్రువుల ఈ దాడి ఆకస్మికంగా చోటుచేసుకున్నందున తమ విజయాన్ని ఆస్వాదిస్తున్న ముస్లింలు తమను తాము తిరిగి సంఘటితం చేసుకోలేక పోయారు. కొంతమంది సహచరులు మాత్రమే మహా ప్రవక్త (స) చుట్టూ గుమిగూడారు, వీరి సంఖ్య 20 కంటే ఎక్కువ కాదు. అయితే వారు ఎంత సమయం శత్రువును అడ్డుకోగలరు? చివరికి, అవిశ్వాసుల సైన్యం కారణంగా, ముస్లిం యోధులు వెనక్కి నెట్టబడ్డారు మరియు పవిత్ర ప్రవక్త యుద్ధభూమిలో ఒంటరిగా మిగిలిపోయారు. ఈ పరిస్థితులలో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తల కవచానికి ఒక రాయి తగిలింది, దాని మేకులు హుజూర్ (స) తలలో చిక్కుకున్నాయి, ఫలితంగా హుజూర్ (స) గుంటలో అపస్మారక స్థితిలో పడిపోయారు. ముస్లింలకు హాని కలిగించేందుకు కొందరు దుష్ట వ్యక్తులు గుంటను తవ్వి కప్పారు. దీని తరువాత, మరికొందరు సహచరులు అమరులయ్యారు మరియు వారి శరీరాలు మహా ప్రవక్త (స) యొక్క శుభప్రదమైన శరీరంపై పడ్డాయి. మహా ప్రవక్త (స) అమరుడయ్యారని ప్రజలలో ప్రచారం జరిగింది. అయితే, అవిశ్వాసుల దాడితో వెనక్కి నెట్టివేయబడిన సహచరులు, అవిశ్వాసులు వెనక్కి వెళ్ళినప్పుడు మరోసారి

మహా ప్రవక్త (స) చుట్టూ గుమిగూడారు. వారు మహా ప్రవక్త (స)ను గుంటలో నుండి బయటకు తీశారు. కొద్దిసేపటి తర్వాత, ప్రవక్త స్పృహలోకి వచ్చారు. ముస్లిం సైన్యాన్ని సమీకరించడానికి హుజూర్ (స) యుద్ధభూమికి నాలుగు వైపులా మనుషులను పంపారు. హుజూర్ (స) తన సహచరులను తీసుకొని పర్వత శిఖరము వద్ద సమావేశమయ్యారు.

"పై చేయి సాధించిన తరువాత, ముస్లిం సైన్యం తాత్కాలిక నష్టాన్ని చవిచూసింది, ఎందుకంటే కొంతమంది మహా ప్రవక్త (స) ఆజ్ఞను ధిక్కరించారు. మహా ప్రవక్త (స) యొక్క మార్గదర్శకత్వం ప్రకారం నడుచుకునే బదులు, వారు తమ స్వంత నిర్ణయాలపై ఆధారపడి ఉన్నారు.

ఒకవేళ వారు ప్రవక్త (స) ఆజ్ఞను నాడి హృదయ స్పందనను అనుసరించినట్లుగా పాటిస్తే మహా ప్రవక్త (స) యొక్క ఆజ్ఞను అనుసరించడం వల్ల ప్రతి వ్యక్తి తమ ప్రాణాలను త్యాగం చేయవలసి వచ్చినను, దానిని ఎటువంటి ప్రాముఖ్యత లేనిదిగా వారు భావించినట్లయితే, వారు వారి స్వంత నిర్ణయం తీసుకోకుండా, విజయం సాధించినా లేదా ఓడిపోయినా సరే, పర్వత మార్గాన్ని విడిచిపెట్టకూడదనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖచ్చితమైన ఆదేశాన్ని పాటించినట్టైయితే శత్రువులకు మళ్లీ దాడి చేసే అవకాశం ఉండేది కాదు మరియు మహా ప్రవక్త (స) మరియు సహచరులు కష్టాలను భరించాల్సిన అవసరం ఉండేది కాదు.

(తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 6, పేజీలు. 410-411)

మీరు అవిధేయతను చూపారు. ఫలితముగా నష్టాన్ని చవిచూశారు. ఇదే దాని ఫలితము అని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చెప్పాడు.

తరువాత, మరొక ప్రదేశంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సూరహ్ అల్-కౌసర్ యొక్క అసాధారణమైన వ్యాఖ్యానాన్ని ప్రస్తావించారు. ఇది చాలా వివరణాత్మక వ్యాఖ్యానం, దీనిలో వారు రజి ఈ సంఘటనను ప్రస్తావించారు. వారు ఇలా వ్రాసారు. "ఉహుద్ యుద్ధంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లింలకు విజయాన్ని అందించాడు, ఆ తర్వాత అవిశ్వాసులు పారిపోయారు. ఖలీద్ బిన్ వలీద్ మరియు అమర్ బిన్ ఆస్, ఇస్లాం యొక్క ఇద్దరు అసాధారణ నాయకులు, ఇంకా ఇస్లాంను స్వీకరించలేదు, పైగా వారు అవిశ్వాసుల పక్షాన పోరాడారు. మహా ప్రవక్త (స) పర్వత కనుమ వద్ద కొంతమంది సహచరులను నియమించారు. ఆపై హుజూర్ (స) వారికి విజయం సాధించినా లేదా ఓడిపోయినా సంబంధం లేకుండా ఆ ప్రదేశం నుండి కదలవద్దని ఖచ్చితంగా ఆదేశించారు. వారు సజీవంగా ఉన్నా లేదా చంపబడినా, వారు ఆ ప్రదేశం నుండి కదలకూడదు. ఆ కాలంలోనూ, నేటికీ కూడా ముస్లింలు జిహాద్ పట్ల మక్కువ కలిగి ఉన్నారు. ముస్లింలు విజయం సాధించినప్పుడు, పర్వత కనుమను కాపాడటానికి నియమించబడిన వ్యక్తులు తమ నాయకుడితో ఇలా అన్నారు: 'దయచేసి మమ్మల్ని జిహాద్‌లో పోరాడటానికి అనుమతించండి. ఇస్లాం విజయం సాధించింది మరియు ఇప్పుడు ఎటువంటి ప్రమాదం లేదు.' అందుకు వారి నాయకుడు ఇలా జవాబిచ్చాడు: 'మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనం గెలిచినా లేదా ఓడిపోయినా, వారు జీవించినా లేదా చంపబడినా, మనం ఇక్కడ నుండి కదలకూడదు అని మనకు ఆజ్ఞాపించారు. కాబట్టి మనం ఇక్కడే ఉండిపోవాలి.' వారు ఇలా అన్నారు: 'విజయం తర్వాత కూడా మనం ఇక్కడే ఉండి వెళ్లిపోవాలనేది మహా ప్రవక్త (స) ఉద్దేశం కాదు. ముందు జాగ్రత్తగా మనల్ని ఇక్కడ నియమించారు. శత్రువు ఇప్పుడు పారిపోయాడు, ఇస్లాం విజయం సాధించింది. ఇప్పుడు మేము ఈ స్థలాన్ని విడిచిపెట్టి, మిగిలి ఉన్న జిహాద్‌లో పాలుపంచుకోవడం వల్ల ఎటువంటి హాని లేదు.' అందుకు వారి నాయకుడు వారితో ఇలా అన్నారు. విజయం సాధించినా, ఓడిపోయినా, జీవించినా, చంపబడినా ఇక్కడి నుండి వెళ్లిపోకూడదని మహా ప్రవక్త (స) మనకు సూచించారు. కాబట్టి, అట్టి ఆజ్ఞ ప్రకారం మనం ఇక్కడే ఉండిపోవాలి.' అయినప్పటికీ, వారు తమ తప్పుడు అభిప్రాయాన్ని నొక్కి చెప్పారు మరియు వారి నాయకుడు చెప్పినదాన్ని అంగీకరించలేదు. వారు తమ నాయకుడితో ఇలా అన్నారు: 'నీకు కావాలంటే ఇక్కడే ఉండు. మేము వెళ్తున్నాము.' అందుకే చాలా మంది నాయకుడిని వదిలి వెళ్లిపోయారు. నాయకుడితో కొంతమంది మాత్రమే మిగిలిపోయారు. "అవిశ్వాసుల సైన్యం పారిపోయింది. ఖలీద్ బిన్ వలీద్ చాలా తెలివైనవాడు మరియు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండేవాడు. అతను ఇస్లాంను స్వీకరించిన తర్వాత అసాధారణమైన విజయాలను సాధించాడు మరియు అవిశ్వాసులకు కూడా అతను అసాధారణమైన నాయకుడిగానే వ్యవహరించాడు. అతను తన సైన్యంతో పారిపోతుండగా, పర్వత మార్గం వైపు చూసాడు, అది ఖాళీగా ఉంది. అమర్ బిన్ ఆస్ అతనితో ఉన్నాడు . అతను అమర్ తో ఇలా అన్నాడు. 'ఇది అద్భుతమైన అవకాశం'. అమర్ కూడా వెనక్కు తిరిగి తన దళాన్ని తిప్పాడు. ఖలీద్ బిన్ వలీద్ ఒక వైపు నుండి వెళ్లి పర్వత మార్గంపై దాడి చేయగా, అమర్ బిన్ ఆస్ మరొక వైపు నుండి దాడి చేశాడు. పర్వత మార్గంలో ముస్లింలను చంపడం, వారు వెనుక నుండి ముస్లిం సైన్యంపై దాడి చేశారు. ముస్లింలు పర్వత మార్గం నుండి తమను తాము రక్షించుకున్నారని భావించారు. కాని ఇప్పుడు వారి సైన్యపు క్రమబద్ధీకరణ చెల్లాచెదురుగా మారిపోయింది. మరియు వారు వరుసలను సరిచేసుకోలేక పోయారు. వారు శత్రు సైన్యం యొక్క సంపదను సేకరిస్తున్నారు. అకస్మాత్తుగా, ఖలీద్ బిన్ వలీద్ మరియు అమర్ బిన్ ఆస్ వెనుక నుండి దాడి చేసారు, చెల్లాచెదురుగా ఉన్నటువంటి ముస్లింలు శత్రువుల ముందుకు వచ్చారు. కొంతమంది ముస్లింలు అమరులయ్యారు, మరికొందరు గాయపడ్డారు మరియు మిగిలిన వారు తమ పాదాలను కోల్పోయారు. ప్రత్యేకించి శత్రువులు దాడిని కొనసాగించి, మహా ప్రవక్త (స) వద్దకు చేరుకున్నప్పుడు, కేవలం 12 మంది సహచరులు మాత్రమే ప్రవక్తతో ఉన్నారు. ఈ ఇద్దరు జనరల్స్, అంటే, ఖలీద్ బిన్ వలీద్ మరియు అమర్ బిన్ ఆస్, దాడి చేయమని వారి ఇతర సేనాధిపతులను పిలిచారు. ఆ విధంగా, 3,000 మంది సైన్యం గుంపు రూపంలో దాడి చేసింది. ఆ సమయంలో శత్రువులు రాళ్లు రువ్వడం, బాణాలు సంధించడం, కత్తులు దూయడం వలన ముస్లిం సైన్యంలో భయాందోళనలు, గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితుల దృష్ట్యా, సహచరులు అసమానమైన త్యాగాలను అందించారు, కానీ వారు 3,000 మంది సైనికులతో పునరుజ్జీవింపబడిన సైన్యం యొక్క దాడిని తట్టుకోలేకపోయారు.

ఈ దాడిలో, మహా ప్రవక్త (స) తమ రెండు దంతాలను కోల్పోయారు, హుజూర్ (స) శిరస్త్రాణానికి ఒక రాయి తగిలి, హుజూర్ (స) తలలో మేకు గ్రుచుకున్నది. దాని ఫలితంగా హుజూర్ (స) స్పృహ కోల్పోయి గొయ్యిలో పడిపోయారు. మహా ప్రవక్త (స) సమీపంలోని సహచరుల మృతదేహాలు హుజూర్ (స) పై పడ్డాయి మరియు హుజూర్ (స) శుభప్రదమైన శరీరం సహచరుల మృతదేహాల కింద దాచబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారని ముస్లింలలో సందడి నెలకొంది. ముస్లింలు అప్పటికే భయాందోళనలో ఉన్నారు, కానీ ఈ వార్త విన్న వారు తమ మిగిలిన ప్రశాంతతను కోల్పోయారు. ఏది ఏమైనప్పటికీ, మహా ప్రవక్త అమరుడయ్యారని అవిశ్వాసులకు తెలిసినప్పుడు, వారు తీవ్ర స్థాయిలో దాడి చేయకుండా వదిలివేశారు. బదులుగా, వారు వెంటనే మక్కాకు బయలుదేరి, మహా ప్రవక్త (స) చంపబడ్డారనే (నవూజు బిల్లాహ్) శుభవార్తను వారికి తెలియజేయడం ఉత్తమమని భావించారు (తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 10, పేజీలు. 340-341, సూరా అల్-కౌసర్, సూక్తి 2)

మహా ప్రవక్త (స) యొక్క ధైర్యసాహసాలు మరియు దృఢత్వానికి సంబంధించి, ఉహుద్ యుద్ధం గురించి మిక్దాద్ బిన్ అమర్ రజి గారి ఒక కథనం ఉంది. వారు ఇలా పేర్కొన్నారు, "అల్లాహ్ ప్రమాణం!, విగ్రహారాధకులు ముస్లింలను చంపారు మరియు మహా ప్రవక్త (స)కు అనేక గాయాలు చేశారు.

వినండి! ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఒక్క అంగుళం కూడా కదలకుండా, శత్రువులపై దృఢంగా నిలబడ్డారు అని సత్యప్రవక్తను పంపిన అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నాను. హుజూర్ (స) సహచరుల బృందం మహా ప్రవక్త (స) వద్దకు చేరుకునేవారు, కానీ శత్రువుల దాడి కారణంగా, వారు మరల హుజూర్ (స) నుండి దూరంగా వెళ్ళిపోయేవారు. (మరో మాటలో చెప్పాలంటే, అవిశ్వాసులు దాడి చేసినప్పుడు, సహచరులు చెదరగొట్టబడేవారు మరియు మళ్లీ సమూహంగా ఏర్పడేవారు). మహా ప్రవక్త (స) నిలబడి, విగ్రహారాధకులు బలవంతంగా వెనక్కి వెళ్ళే వరకు తన విల్లుతో బాణాలు వేయడం మరియు రాళ్లు విసరడం కొనసాగించారు, హుజూర్ (స) తన సహచరుల సమూహంతో పాటు స్థిరంగా ఉన్నారు.

మరొక కథనం ప్రకారం, మహా ప్రవక్త (స) తన స్థానంలో దృఢ నిశ్చయంతో ఉన్నారని మరియు ఒక్క అడుగు కూడా వెనక్కి తగ్గలేదని పేర్కొనబడింది. నిజానికి, హుజూర్ (స) శత్రువులతో పోరాడుతూనే ఉన్నారు మరియు తన విల్లుతో వారిపై బాణాలు ప్రయోగించారు, విల్లు తాడు విరిగిపోయింది మరియు ఆ ముక్క హుజూర్ (స) చేతిలో ఉండిపోయింది. అది హుజూర్ (స) చేతి కంటే పెద్దది కాదు. (అనగా, బాణాలు ప్రయోగించిన విల్లు విరిగింది). ఉకాషా బిన్ మిహసన్ రజి విల్లును సరిచేయడానికి మహా ప్రవక్త (స) నుండి విల్లును తీసుకున్నాడు, కానీ అలా చేయలేక ఇలా అన్నాడు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! ధనుస్సు త్రాడు పొడవు సరిపోవడం లేదు." అందుకు మహా ప్రవక్త (స) అతనిని విల్లును లాగమని ఆదేశించారు. అలా దానిని లాగినందు వలన ఆ త్రాడు సరిపోయింది. "హుజూర్

(స) సత్యంతో పంపిన అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నాను, నేను విల్లును లాగినప్పుడు అది మరొక చివరకి చేరుకుంది మరియు నేను దానిని రెండు లేదా మూడు సార్లు విల్లు యొక్క కొన చుట్టూ చుట్టాను''. అది సరిపోలేదు అయితే బహుశా అద్భుతంగా అది తగినంత పొడవుగా మారింది.

ఆ తరువాత, మహా ప్రవక్త (స) తన విల్లును పట్టుకుని బాణాలు వేయడం కొనసాగించారు. మరియు అబూ తల్హ రజి మహా ప్రవక్త (స) ముందు నిలబడి హుజూర్ (స)కు రక్షణగా నిలిచారు. మహా ప్రవక్త (స) యొక్క విల్లు అప్పుడు ముక్కలుగా విరిగింది మరియు హుజూర్ (స) వద్ద బాణాలు కూడా లేకుండా పోయాయి. కతాదా బిన్ నుమాన్ ఆ విల్లును తీసుకున్నారు. అలా అది ఎల్లప్పుడూ అతని వద్దనే ఉండిపోయింది. మహా ప్రవక్త (స) బదులుగా రాళ్ళు విసరడం ప్రారంభించారు.

నాఫిఅ బిన్ జుబైర్ రజి ఇలా వివరించారు. ముహాజిరిన్‌లలో ఒకరు ఇలా చెప్పడం నేను విన్నాను. "నేను ఉహుద్ యుద్ధంలో పాల్గొన్నాను. నేను చూశాను. నలువైపుల నుండి బాణాలు కురుస్తున్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యలో ఉన్నారు. అన్ని బాణాలు హుజూర్ (స)కు దూరంగా పడిపోయేవి. ఆ రోజు, నేను అబ్దుల్లా బిన్ షిహాబ్ జుహ్రి రజిని చూశాను. అతను 'ముహమ్మద్ ఎక్కడ ఉన్నాడో నాకు చూపించు, అతను బతికి ఉంటే నేను ప్రాణాలతో మిగలను అని అంటున్నాడు. ఆ సమయంలో ప్రవక్త (స) అతనికి సమీపంలోనే ఉన్నారు. మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల ఎవరు లేరు. అతడు ముందుకు వెళ్ళినప్పుడు సఫ్వాన్ బిన్ ఉమయ్యా అతనిని మందలించాడు, దానిపై అతను ఇలా అన్నాడు, 'అల్లాహ్ ప్రమాణం!, నేను అతనిని చూడలేదు.' (సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మహా ప్రవక్త (స) ను ఈ విధంగా రక్షిస్తున్నాడు). అల్లాహ్ ప్రమాణం!, హుజూర్ (స) మా నుండి రక్షించబడ్డారు అని చెబుతున్నాను. అల్లాహ్ ప్రమాణం!, మేము నలుగురు మక్కా నుండి వారిని చంపాలని ప్రతిజ్ఞలు మరియు వాగ్దానాలు చేసుకొని బయలుదేరినాము. కాని మేము వారి వద్దకు కూడ చేరుకోలేక పోయాము.

ఇబ్న్ సాద్ ఇలా పేర్కొన్నాడు, అబూ నిమర్ కినానీ ఇలా తెలిపారు. "నేను విగ్రహారాధకులతో కలిసి ఉహుద్ యుద్ధంలో పాల్గొన్నాను. ఆరోజు నేను ఐదుగురిపై లక్ష్యాలను నిర్దేశించాను మరియు వారిపై నా బాణాలను ప్రయోగించాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూస్తూ ఉండిపోయాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సహచరుల మధ్యలో ఉన్నారు. హుజూర్ (స) ఎడమ మరియు కుడి వైపున బాణాలు పడిపోసాగాయి. మరికొన్ని బాణాలు హుజూర్ (స) ముందు పడిపోయేవి, వెనకాల పడిపోయేవి. తరువాత, సర్వశక్తిమంతుడైన అల్లా నన్ను ఇస్లాం వైపు నడిపించాడు. తరువాత అతను ముస్లిం అయ్యాడు. (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్, పేజీలు. 196-197 నుండి తీసుకోబడింది)

దీనిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మక్కా జీవితం ఒక అద్భుత ఆదర్శం. (హుజూర్ (స) గారి ధైర్యసాహసాల గురించి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాం ఇలాతెలిపారు. ఒక కోణంలో, వారు (స) తన జీవితమంతా కష్టాలను భరించవలసి వచ్చింది. ఉహుద్ యుద్ధంలో, మహా ప్రవక్త (స) ఒంటరిగా నిలిచారు. యుద్ధ సమయంలో, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తాను అల్లాహ్ యొక్క ప్రవక్తను అని ప్రకటించడం, హుజూర్ (స) గొప్పతనాన్ని, ధైర్యాన్ని మరియు దృఢత్వాన్ని బహిర్గతం చేస్తుంది.

(మాల్ఫుజాత్, సంపుటి 2, పేజి 309, ఖాదియాన్)

శత్రువుల మధ్య నిలబడి ఉన్నప్పటికీ, హుజూర్ (స) తమ గుర్తింపును దాచలేదు, వాస్తవానికి, ప్రజలందరికీ తెలియజేయడానికి హుజూర్ (స) అలా ప్రకటించారు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "ప్రవక్తలు మరియు సాధువులు అనుభవించే కష్టాలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క శిక్ష మరియు అసంతృప్తికి గురైన యూదులకు లభించునట్టి శాపాలు మరియు అవమానాల వంటివి కావు. నిజానికి, ప్రవక్తలు ధైర్యసహసాల గొప్ప నమూనాను ప్రదర్శిస్తారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఇస్లాం పట్ల ఎలాంటి శత్రుత్వం లేదు. కానీ చూడండి! ఉహుద్ యుద్ధంలో హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి ఎలా ఒంటరిగా మిగిలిపోయారో చూడండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధైర్యసాహసాలను బహిర్గతం చేయడమే దీని వెనుక దాగి ఉన్న ఆంతర్యం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 10,000 మంది సైన్యం మధ్య ఒంటరిగా నిలబడి, తాను అల్లాహ్ యొక్క ప్రవక్త అని ప్రకటించుకున్నారు. మరే ఇతర ప్రవక్తకు ఇటువంటి ఉదాహరణను ప్రదర్శించే అవకాశం లభించలేదు.

(మాల్ఫుజాత్, సంపుటి 2, పేజీలు. 172-173, ముద్రణ 2022)

ఒక పత్రికలో ఈ విధముగా ప్రచురించబడింది. ఎందుకనగా ఉహుద్ యుద్ధంలో, 3,000 మంది సైన్యం ఉంది, కాని హుజూర్ (స) రెండు యుద్ధాలను కలిపి ప్రస్తావించే అవకాశం ఉంది. అహ్జాబ్ యుద్ధంలో, అవిశ్వాసులు మొత్తం 10,000 మంది ఉన్నారు. మరియు ఇతర యుద్ధాలలో, శత్రువులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ, హుజూర్ (అ) నిరూపించు ప్రధాన అంశం ఏమిటంటే, అవిశ్వాసుల ముందు కూడా హుజూర్ (స) ఒంటరిగా నిలిచి ఉన్న కూడ ప్రదర్శించినటు వంటి దైర్యం మరియు ఆదర్శం. ఇలాంటి ఆదర్శమును ప్రదర్శించే అవకాశం మరే ఇతర ప్రవక్తకు రాలేదు.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " దేవుడు సర్వశక్తిమంతుడు, తాను కోరుకున్న దేనికైనా బలాన్ని ప్రసాదించగలడు. అందువలన, అతనిని చూసే సామర్థ్యం అతని ప్రసంగం ద్వారా వ్యక్తమవుతుంది. ఈ దైవిక ప్రసంగం వల్లనే ప్రవక్తలు ఆయన ముందు తమ ప్రాణాలను అర్పించారు. పైపై ప్రేమ ఉన్నవాడు అలాంటి పని చేయగలడా? ఈ దైవిక ప్రసంగం కారణంగా ఈ రంగంలోకి ప్రవేశించిన ఏ ప్రవక్త కూడా దాని నుండి వైదొలగలేదు లేదా అవిధేయత చూపలేదు. మరో మాటలో చెప్పాలంటే, వారు వాగ్దానం చేసినప్పుడు, దానిపై దృఢంగా ఉన్నారు.

ఉహుద్ యుద్ధంలో జరిగిన సంఘటనకు సంబంధించి ప్రజలు అనేక వివరణలు ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ, ఇది దేవుని గొప్పతనానికి మరియు మహిమకు నిదర్శనం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాకుండా మరెవ్వరికీ దీనిని తట్టుకునే శక్తి లేదు. అందుకే హుజూర్ (స) అక్కడే నిలబడి పోయారు. ఇతర సహచరులు తమ పట్టును కోల్పోయినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో హుజూర్ (స) భగవంతుని పట్ల ఉన్నటు వంటి చిత్తశుద్ధి మరియు విధేయతకు సాటి మనకు కనిపించదు. అదే విధముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం లభించినటు వంటి దైవిక మద్దతు యొక్క ఉదాహరణ కూడ మనకు కనిపించదు.

(మాల్ఫుజాత్, సంపుటి 5, పుట 268, ఎడిషన్ 2022)

నేను, ఇన్షా అల్లాహ్, మరిన్ని వివరాలను తదుపరి జుమాలో ప్రస్తావించుతాను. ఇప్పుడు నేను ముందుగా మన జమాత్ సేవకుడు, మన దీర్ఘకాల మిషనరీలలో ఒకరైన డాక్టర్ జలాల్ షామ్స్ యొక్క మంచి లక్షణాలను చెప్పాలను కుంటున్నాను. నేను నిన్న అతని అంత్యక్రియల ప్రార్థనను చదివించాను, కాని నేటి శుక్రవారం ప్రసంగంలో కూడా అతని గురించి కొన్ని విషయాలు ప్రస్తావించాలను కుంటున్నాను. అతను చాలా సమర్థుడు, తెలివైనవాడు, సరళమైన మరియు నమ్మకమైన జీవిత భక్తుడు. అతను ఇటీవల 79 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అతను 1969లో చాలా మంచి మార్కులతో జామియా అహ్మదీయా నుండి షాహిద్ డిగ్రీతో పట్టభద్రుడయ్యాడు. అతను మొదట పాకిస్తాన్‌లోని వివిధ ప్రదేశాలలో పనిచేశాడు మరియు తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ సూచన మేరకు, అతను టర్కిష్ భాష నేర్చుకోవడానికి పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌కు పంపబడ్డాడు. తరువాత, టర్కిష్

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)*

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.'' అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

భాషలో తదుపరి అధ్యయనాలను కొనసాగించడానికి, అతను 1974లో టర్కీకి పంపబడ్డాడు, అక్కడ అతను చాలా మంచి మార్కులతో టర్కిష్ భాషలో పిఎచ్‌డి డిగ్రిని పొందాడు. తరువాత అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ సూచన మేరకు యు.కేకి వెళ్ళాడు. ఇక్కడ మరియు జర్మనీలలో మిషనరీగా సేవ చేసే అవకాశం అతనికి లభించింది. టర్కీ, జర్మనీ మరియు యు.కే నుండి చాలా మంది అతని గురించి వ్రాసారు. అతనికి చాలా విస్తృత పరిచయాలు ఉన్నాయి మరియు చాలా మందికి అతని గురించి తెలుసు. తరువాత అతను ఇక్కడ యు.కే లోని టర్కిష్ డెస్క్‌కి ఇన్‌ఛార్జ్‌గా కూడా నియమించబడ్డాడు మరియు అతను తన చివరి శ్వాస వరకు అత్యంత చిత్తశుద్ధి మరియు అంకితభావంతో ఈ పదవిలో కొనసాగాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి గొప్ప తెలివితేటలు, యోగ్యత మరియు చతురతను ప్రసాదించాడు. అతను టర్కిష్‌లో డిగ్రీ పొందినప్పుడు, ఇస్తాంబుల్‌లోని విశ్వవిద్యాలయం అతనికి ప్రొఫెసర్‌గా ఉద్యోగం ఇచ్చింది. ఇది చాలా మంచి ఉద్యోగం మరియు వారు జీతంలో గణనీయమైన మొత్తాన్ని కూడా అందించారు. దీనిపై, అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ నుండి మార్గనిర్దేశం కోరాడు. అందుకు హుజూర్ రహ్మ అతనికి ముందుకు వెళ్లాలా వద్దా అని అతనికి సూచించలేదు, బదులుగా ప్రార్థనలు చేయమని మరియు ఈ విషయంపై చర్చించిన తర్వాత, ఒక నిర్ణయం తీసుకోవాలి అని మరియు స్వయముగా తాను ఏమి కోరుకుంటున్నాడో ఆలోచించమని మాత్రమే సూచించారు. కాబట్టి, అతను సర్వశక్తిమంతుడైన అల్లాను ప్రార్థించాడు మరియు తన జీవిత భక్తికి ప్రాధాన్యత ఇచ్చాడు మరియు తరువాత ఉద్యోగ ప్రతిపాదనను తిరస్కరించాడు. 2002లో, టర్కీకి అధికారిక పర్యటనలో ఉన్నప్పుడు, అక్కడ తబ్లీగ్ నిర్వహిస్తున్నందుకు ఇద్దరు ఇతర సభ్యులతో పాటు అరెస్టయ్యాడు. నాలుగైదు నెలలు అల్లాహ్ మార్గంలో ఖైది ఘనత ఆయనకు దక్కింది.

తన సహోద్యోగులతో కలిసి పవిత్ర ఖురాన్‌ను టర్కిష్‌లోకి అనువదించడం అతని ముఖ్యమైన విజయాలలో ఒకటి. ఇది కాకుండా, అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి డజన్ల కొద్దీ పుస్తకాలను అనువదించాడు మరియు నైతిక శిక్షణ మరియు ప్రచారం కోసం ఉపయోగించే అనేక కరపత్రాలు, సంచికలను మరియు పుస్తకాలను టర్కిష్‌లోకి రచించాడు మరియు అనువదించాడు. అతను విద్యావేత్త మరియు పఠనంపై మక్కువ ఉన్న పండితుడు. అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల పుస్తకాలను చాలా లోతుగా అధ్యయనం చేశాడు. పుస్తకాలపై నోట్స్ రాసుకునేవాడు. జమాత్ పుస్తకాల అధ్యాయణమే కాకుండా ఇతర విభాగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం కూడ ఆయనకు చాలా ఇష్టం. అతను గ్రహణశక్తి మరియు తెలివిగలవాడు మరియు అతని స్నేహితులు మరియు సహోద్యోగులతో ఏదేని విజ్ఞాన పరమైన అంశాలను చర్చించినప్పుడు అతను చాలా నిగూఢతతో మాట్లాడేవారు. అతనికి అర్థం కానప్పుడు, ఏదేని సమస్య ఎదురైనప్పుడు అతను అహంకారాన్ని చూపకుండా సహాయం కోసం జూనియర్ మిషనరీలను కూడా సంప్రదించేవాడు.

భాషలను నేర్చుకోవడంలో నైపుణ్యం కలిగి ఉండడం అతనికి దేవుడు ఇచ్చిన ఒక గొప్ప వరం. అతని స్థానిక భాషలైన ఉర్దూ మరియు పంజాబీతో పాటు, అతను టర్కిష్‌లో పిహెచ్‌డిని పొందాడు మరియు భాషలో అసాధారణ నైపుణ్యాన్ని పొందాడు. అతను ఇంగ్లీష్, అరబిక్, జర్మన్ మరియు పర్షియన్ భాషలను కూడా మాట్లాడగలిగాడు. వాస్తవానికి, కొన్ని సందర్భాల్లో, భాషతో పరిచయం ఉన్నవారు ఎవరూ లేనప్పుడు, అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారి సమావేశాలను అరబిక్‌లోకి అనువదించాడు. అతను సరైకి భాష కూడా మాట్లాడగలడు. ప్రారంభంలో, అతను జుమా ప్రసంగం ముగిసిన వెంటనే అనువాదం చేసేవాడు. టర్కిష్ బాగా తెలిసిన వారు అతని ప్రమాణికంను మరియు పదజాలం స్థాయిని ప్రశంసించారు. అతను బహిరంగంగా మాట్లాడటం మరియు రాయడంలో కూడా చాలా నైపుణ్యం కలిగి ఉన్నాడు. అయినప్పటికీ, అతను చాలా అద్భుతమైన లక్షణాలను కలిగి ఉన్నాడు. అతను మానవజాతి హక్కులతో పాటు అల్లాహ్ యొక్క హక్కులను ఉన్నత ప్రమాణాలతో నెరవేర్చాడు. తనతో సంబంధం ఉన్నా లేకపోయినా అందరినీ ప్రేమగా చూసుకునేవాడు, ఈ విషయమై చాలా మంది నాకు లేఖలు రాశారు. అతను సానుభూతి మరియు స్నేహశీలియైనవాడు. ఇతరులతో అతని సమావేశాలు వారిపై శాశ్వత ముద్రలు వేస్తాయి. అతను అల్లాపై పూర్తి విశ్వాసం మరియు నమ్మకాన్ని కలిగి ఉన్నాడు. అతను నిరుపేదలకు మరియు అవసరమైన వారికి తారతమ్యాలు లేకుండా సహాయం చేశాడు. అతనికి ఖిలాఫత్ అంటే అమితమైన ప్రేమ. అతను నిజమైన కలలు మరియు దర్శనాలను చూశాడు. భగవంతుని స్మరణలో నిమగ్నమై ఉన్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని స్థానాన్ని ఉన్నతపరచుగాక!. అతని భార్య మరియు పిల్లలకు సహనం మరియు ధైర్యాన్ని ప్రసాదించి, అతని సద్గుణాలను కొనసాగించేలా చేయును గాక!.

ప్రస్తావించబడిన వారిలో అనగా మరణించిన మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు, వారి పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను నేను తరువాత చదివిస్తాను. వారిలో మొదటి వ్యక్తి ముహమ్మద్ ఇబ్రహీం భాంబ్డి సాహిబ్. అతను 106 సంవత్సరాల వయస్సులో కొద్ది రోజుల క్రితం మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. కొన్ని రికార్డుల ప్రకారం, అతని వయస్సు 106 అని, మరికొందరు అతని వయస్సు 109 అని పేర్కొంటారు. మొత్తానికి అతని వయస్సు 106 –109 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, అతను వసియ్యత్ చేశాడు. అహ్మదీయత్ తన తండ్రి చౌదరి అబ్దుల్ కరీం సాహిబ్ ద్వారా అతని కుటుంబంలోకి ప్రవేశించింది. అతను 1918 లేదా 1919లో బైఅత్ చేయు భాగ్యమును పొందాడు.

తన తండ్రి బైఅత్‌ను గూర్చి ప్రస్తావిస్తూ, ఇబ్రహీం భాంబ్డీ సాహిబ్ ఇలా వ్రాశాడు, "సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, నా కుటుంబం మా తండ్రి ద్వారా అహ్మదీయత్‌లోకి ప్రవేశించింది. అంతకు ముందు, మా నాన్న అహ్ల్–ఎ–హదీస్ శాఖకు చెందినవారు. 1918లో కంటిశుక్లం ఏర్పడటంతో అతని దృష్టి చాలా బలహీనపడింది. చికిత్స నిమిత్తం ఖాదియాన్‌లోని నూర్ ఆస్పత్రికి వెళ్లాడు. మా నాన్న గారు చాలా ప్రముఖులు కాబట్టి, చౌదరి అబ్దుల్ కరీం గారు హాస్పిటల్‌లో చేరినట్లు విన్న చాలా మంది ఆయనను పరామర్శించడానికి వచ్చారు. మాస్టర్ అబ్దుర్ రెహమాన్, మెహర్ సింగ్ మరియు ఇతర గౌరవప్రదమైన వ్యక్తులు కూడా చౌదరి సాహిబ్ పట్ల ఉన్న అభిమానం వలన అప్పుడప్పుడు సందర్శించడానికి వచ్చారు. ఆ గౌరవప్రదమైన సందర్శకులు కూడా ఆయనకు ప్రాచారం ప్రారంభించారు." అతను ఇంకా ఇలా వ్రాశాడు, "యేసు చనిపోయాడనే విషయం మరియు సిద్ధాంతం మా నాన్న మేథస్సుకు చాలా స్పష్టముగా అర్థమైనది. జీసస్ సజీవంగా లేడని మరియు నిజానికి ఆయన మరణించాడని అతని హృదయం అంగీకరించింది. ఆ విధంగా, యేసు గతించినందున మసీహ్ మౌవూద్ (అ) సత్యవంతులని అతని హృదయం అంగీకరించింది మరియు మసీహ్ మౌవూద్ (అ) యొక్క ఆగమనం ఈ కాలపు అవసరం. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క ఆగమనపు యుగం అని, అతను ఇప్పుడు రాకపోతే, మరి ఎప్పుడు అవతరిస్తాడు? అని ఆలోచించాడు. అలా అతను అనారోగ్యంతో ఉన్నప్పుడే ఖాదియన్‌లో బైఅత్ చేశాడు. అతను తన గ్రామమైన భాంబ్డీకి తిరిగి వచ్చినప్పుడు, అతను అహ్మదీయత్‌ను అంగీకరించాడని ప్రజలు తెలుసుకున్నారు మరియు వారి పట్ల విచారం వ్యక్తం చేయడానికి అతనిని కలవడానికి వచ్చారు. ప్రజలు ఇలా అన్నారు, 'ఓ మియాన్ అబ్దుల్ కరీం, మీరు ఖాదియాన్‌కు ప్రయాణించిన తర్వాత "మీర్జాయ్" అహ్మదీ అవుతారని మాకు తెలిసి ఉంటే, మీరు అంధుడిగా ఉన్న అంగీకరించే వారము కాని ఖాదియాన్‌కు వెళ్లకుండా మిమ్మల్ని నిరోధించేవారము. అందుకు అతని తండ్రి ఇలా సమాధానమిచ్చాడు, "నా ఆధ్యాత్మిక దృష్టితో పాటు నా చూపు పదును పెరిగింది." అతను ఇంకా ఇలా అన్నాడు, "భౌతిక దృష్టి కంటే ఆధ్యాత్మిక దృష్టి చాలా ముఖ్యమైనది. నన్ను సరైన మార్గంలో నడిపించినందుకు సర్వశక్తిమంతుడైన

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**

**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కోరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

అల్లాకు నేను కృతజ్ఞతలు ఎన్ని చెప్పిన తక్కువే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యవంతులే అని నేను బహిరంగంగా సాక్ష్యమివ్వగలను అని అన్నాడు. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల ఆ గ్రామస్తుల హృదయాలలో చాలా ద్వేషం ఉంది. మౌల్వీలు ప్రజల మనస్సులో ఎంతటి విషాన్ని నింపారనగా ప్రజలు వారితో ఒకవేళ "మీరు మహదీ అని ప్రకటించుకున్న మేము మిమ్మల్ని అంగీకరిస్తాము, కానీ మేము మీర్జా గులాం అహ్మద్‌ను అంగీకరించము" అని అన్నారు. అందుకు అతని తండ్రి ఇలా అన్నాడు, మీరే చూడండి! ఇదే సత్యనిదర్శనంనకు గొప్ప సంకేతం. కాబట్టి నేను అతనిని అంగీకరించాను, అతడు సత్యవంతులని నమ్మాను. కావున మీరు కూడ విశ్వసించండి.

మొత్తానికి వీరి తండ్రి గారు ఖాంబ్టీ సాహిబ్ గారిని మరియు అతని సోదరుడిని 1926లో ఖాదియన్‌లోని మదర్సా-ఎ-అహ్మదీయాలో చేర్పించారు. రోజూ అయిదు మైళ్లు ప్రయాణించి పాఠశాలకు వచ్చేవారు. వీరి తండ్రి గారు 1931లో చనిపోయాడు. అప్పుడు అతని సోదరులను (ఇద్దరు సోదరులను అనగా ఇబ్రహీం బాంబ్టి సాహిబ్ మరియు అతని తమ్ముడిని) ఖాదియన్‌కు పంపవద్దని, వారు చాలా దూరం ప్రయాణించవలసి వస్తుందని మరియు బదులుగా వారిని దగ్గరిలోనే ఉన్న పాఠశాలలో చేర్పిస్తామని తల్లిని ఒప్పించడానికి ప్రయత్నించారు. దగ్గరగా. అయితే, వాళ్ల అమ్మ, "నేను అలా చేయలేను. వారి తండ్రి వారిని మదర్స అహ్మదీయాలో చేర్పించారు. కావున ఇప్పుడు కూడ వారు మదర్స అహ్మదీయాలోనే ఉంటారు అని చెప్పింది. అందువల్ల వారు ఖదియాన్‌కు వెళ్లడం కొనసాగించారని అతను చెప్పాడు. ఆ సమయంలో ఏడవ తరగతి తర్వాత జామియాలో చేరే అవకాశం ఉన్నందున ఖాదియాన్‌లోని మదర్సాలో తన చదువు పూర్తయ్యాక జామియా అహ్మదీయాలో చేరాడు. ఆ తర్వాత 1941లో ప్రైవేట్‌గా మెట్రిక్యులేషన్ పరీక్ష పూర్తి చేశారు. 1939లో మౌల్వీ ఫాజిల్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖసీదాను పూర్తిగా కంఠస్థం చేసాడు. అతను కలాం-ఎ-మహమూద్ మరియు దుర్ర్-ఎ-సమీన్ నుండి చాలా పద్యాలను కంఠస్థం చేసాడు. అతను చాలా కొటేషన్లను కూడా కంఠస్థం చేసాడు. కావున అతను తక్షణమే ఆధారాలను తెలిపేవారు. 1939 లో పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి మౌల్వీ ఫాజిల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తరువాత అతను తన జీవితాన్ని అంకితం చేశాడు. అతను రెండవ ఖలీఫాను చూడటానికి వెళ్ళినప్పుడు, "ఆఫీస్ పని నేర్చుకోండి" అని చెప్పాడు. 1 జనవరి 1944 న, అతను మదర్స అహ్మదీయాలో మతపరమైన అధ్యయనాలు మరియు అరబిక్ ఉపాధ్యాయునిగా నియమించబడ్డాడు. 1941 నుండి 1947 వరకు, అతను సమాజానికి సేవ చేశాడు. మూడు సంవత్సరాలు, 1941 నుండి 1944 వరకు, అతను హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి యొక్క వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశాడు. ఆఫీస్ వర్క్ నేర్చుకోమని హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సూచించినట్లుగా అతను నజరత్ బైతుల్ మాల్‌లో కూడా పనిచేశాడు. ఆ తర్వాత, 1947లో, అతను ఖాదియాన్‌లోని తాలిముల్ ఇస్లాం హైస్కూల్‌లో ప్రొఫెసర్‌గా నియమితుడయ్యాడు మరియు దేశవిభజన తర్వాత, అతను తాలిముల్ ఇస్లాం హైస్కూల్ రబ్వాలో 1974 వరకు పనిచేశాడు. తర్వాత, 1974లో పాఠశాలలో రిటైర్ అయ్యాడు. మరియు 1975 నుండి 1994 వరకు, అతను వక్ఫ్-ఎ-జాదిద్ విభాగంలో ఇన్‌స్పెక్టర్ వక్ఫ్-ఎ-జాదిద్ నజీమ్ ఇర్షాద్‌గా పనిచేశాడు. అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ హజ్రత్ మీర్జా తాహిర్ అహ్మద్‌తో కూడా పనిచేశాడు మరియు హుజూర్ రహ్మ సూచనల మేరకు, అతను వివిధ విషయాలను పరిష్కరించుకోవడానికి వివిధ ప్రదేశాలను సందర్శిస్తాడు. అతను ముఅల్లీమీన్‌కు స్థానిక ఉపాధ్యాయుడిగా బోధించే బాధ్యతను స్వీకరించాడు. అతను యాభై సంవత్సరాలకు పైగా దార్-అన్-నాస్ర్ పరిసర ప్రాంతానికి స్థానిక అధ్యక్షుడిగా పనిచేశాడు. అతను ఇమామున్ సలాత్ మరియు అతను తరావీహ్ ప్రార్థనలను చేపించు బాధ్యతలను చేపట్టాడు. అతను పవిత్ర ఖురాన్‌లోని చాలా భాగాన్ని కంఠస్థం చేశాడు.

అతని కుమార్తెలలో ఒకరు ఇలా వ్రాసారు, "బంధువుల పట్ల ఆయన వ్యవహరించిన తీరు ఆదర్శప్రాయమైనది. రబ్వా వెలుపల నివసించే మా బంధువులలో ఎవరైనా పిల్లలు విద్యభ్యాసం కోసం మా ఇంట్లోనే ఉండేవారు. అతని సుదీర్ఘమైన, శుభకరమైన మరియు చురుకైన జీవితానికి రహస్యం ఫజ్ర్ కోసం ఉదయాన్నే నిద్రలేవడం, అల్లాహ్ స్మరణలో నిమగ్నమై ఉండటం, నడవడం, పాఠశాలకు మరియు అతని పనికి సైకిల్‌పై వెళ్లడం. అతను చాలా తేలికైన ఆహారాన్ని తీసుకునేవారు. ం మరియు అతను ఎల్లప్పుడూ సంతృప్తిగా మరియు ఓపికగా ఉంటాడు. అతనికి ఖలీఫాల పట్ల అపారమైన మరియు నిజమైన ప్రేమ ఉండేది. మరల ఇలా తెలిపింది.

"మేమంతా పిల్లలం విదేశాల్లో ఉన్నాము. అతను కూడా విదేశాలకు రావాలని మేము అతనికి చెప్పినప్పుడు, అతను ప్రతిరోజూ హజ్రత్ ముస్లే-ఎ-మౌవూద్ రజి సమాధిని సందర్శించి ప్రార్థన చేయవలసి ఉందని, అందువల్ల అతను విదేశాలకు రాలేనని చెప్పాడు. అతను హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజితో ప్రత్యేక ప్రేమ మరియు అనుబంధాన్ని కలిగి ఉన్నాడు. ఎవరైనా ప్రార్థనలు చేయమని తన వద్దకు వచ్చినప్పుడు, అతను మొదట ఆ వర్తమాన ఖలీఫాకు ఒక లేఖ రాయమని చెబుతాడు, ఆపై అతను చేతులు పైకెత్తి ప్రార్థిస్తాడు. అప్పుడు అతను తన చేతులు పైకెత్తి ఆ వ్యక్తి కోసం ప్రార్థిస్తాడు. నిద్రపోయే ముందు, అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి "యా ఐనా ఫైజిల్లాహి వల్-ఇర్ఫానీ" అనే ఖాసిదా యొక్క అన్ని ద్విపదలను చదివేవాడు. అతను నిద్రపోయే ముందు వాటిని పూర్తిగా చదివేవాడు.

మరల ఆమె ఇలా వ్రాసింది, "నా తండ్రి తన తండ్రి (అంటే అతని కుమార్తె తాత) చూసిన ఒక కలను తరచుగా గుర్తుచేసుకుంటుండేవాడు. తాతకు సంబంధించింది. 'ఇబ్రహీంగారు ఖర్జూర చెట్టు పైకి ఎక్కుతున్నాడు, అతను పడిపోతాడేమోనని నేను భయపడిపోయాను, కానీ నేను చూస్తుండగానే, అతను చెట్టుపైకి చేరుకున్నాడు, కాబట్టి మా నాన్న ఆ కలను అతని దీర్ఘాయువు మరియు జ్ఞానం పెరగడం అని అర్థం చేసుకున్నారు."

పాకిస్థాన్‌లోని నజీర్ దివాన్‌గా ఉన్న షేక్ ముబారక్ అహ్మద్ ఇలా వ్రాశాడు, "నేను కూడా అతని విద్యార్థినే, ఆ తరువాత నేను కూడా అతనితో ఐదేళ్లపాటు ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బోధించాను. బోర్డింగ్ పాఠశాలలో, ఖాంబ్టీ సాహిబ్ ట్యూటర్‌గా పనిచేశాడు మరియు అతను చాలా కాలం పాటు అక్కడ పనిచేశాడు. వారు అహ్మదీ అయినా లేదా అహ్మదీయేతరు అయినా, అతను బోర్డింగ్ స్కూల్‌లోని విద్యార్థులందరినీ ప్రేమతో మరియు కరుణతో చూసేవాడు. అతను ప్రతి విద్యార్థి యొక్క వైఖరి మరియు వ్యక్తిత్వానికి అనుగుణంగా శిక్షణ యొక్క నిర్దిష్ట శైలిని అవలంబించేవాడు. విద్యార్థులు కూడా అతనితో చాలా త్వరగా అనుబంధించబడతారు మరియు వారి తండ్రితో సమానంగా గౌరవంగా మరియు మర్యాదగా చూసేవారు. అతను బోర్డింగ్ స్కూల్లో ఎక్కువ సమయం గడిపేవాడు. అతను ప్రార్థనలకు నాయకత్వం వహించేవాడు. అతను ముఖ్యంగా ప్రతి విద్యార్థి ప్రార్థనలపై దృష్టి పెట్టాడు మరియు అతను చాలా ప్రేమ మరియు దయగలవాడు. నేను కూడా అతని విద్యార్థినే మరియు అతను నాతో కూడా కఠినంగా ఉండేవాడు. నిజానికి, నేను నజీర్-ఎ-అలా అయినప్పుడు, నేను అతని కఠినత్వాన్ని అతనికి గుర్తుచేయగా అతను నవ్వేవాడు. కానీ క్రమశిక్షణతో పాటు అతను సానుభూతితో కూడ చూపేవాడు. అతని ఉద్దేశం ఎల్లప్పుడూ సంస్కరణను సాధించడమే. అతను స్థానిక అధ్యక్షుడిగా బాధ్యతలను గౌరవప్రదంగా నిర్వర్తించాడు మరియు అతను తరచూ ఇలా వ్యాఖ్యానించేవాడు, "పురుషులు లేని లేదా మహిళలు ఒంటరిగా నివసించే అన్ని ఇళ్ల గురించి నాకు తెలుసు. ఇంటి మనుషులు ప్రయాణంలో ఉన్నప్పుడు, నేను మార్కెట్‌కి వెళ్లే దారిలో ఆ ఇళ్లన్నింటికి చేరుకునేవాడిని, తద్వారా నగరంలో వారికి ఏదైనా పని ఉంటే, వారు నాకు చెప్పగలరు. అతని వద్ద ఒక సంచి, పెన్ను మరియు కాగితం ఉండేది. నేను తీసుకురావడానికి అవసరమైన వస్తువులను వారు వ్రాస్తారు. అప్పుడు అతను వస్తువులను కూడా వదిలివేసి, ప్రతి ఇంటికి కిరాణా సామాను పంపిణీ చేస్తాడు. ఎవరైనా ఉత్తరం రాస్తే ఆ ఉత్తరాన్ని పోస్టాఫీసులో పోస్ట్ చేసేవారు. ఉత్తరాలు వస్తే పోస్టాఫీసు నుంచి తెచ్చి సంబంధిత ఇంటికి చేరవేసేవాడు. ఎవరైనా ఉత్తరాన్ని బిగ్గరగా చదవమని అడిగితే, వారు చదవలేరు కాబట్టి, అతను కూడా వారి కోసం లేఖను బిగ్గరగా చదివాడు. అతను చాలా నమ్మదగినవాడు. అతను ఇతరులతో ఎవరి వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడడు. ఆయన ఆ ప్రాంతానికి స్థానిక అధ్యక్షుడిగా ఉండడంతో కొందరు భార్యలు ఆయనకు కొన్ని సమస్యలను తెల్పుకునేవారు, తమ భర్తల బలహీనతలను ప్రస్తావించేవారు. కాబట్టి, భర్తలకు బాధ కల్గకుండా అతను మంచి క్షణంను చూసి వారికి నచ్చజెప్పేవారు, పురుషులకు సలహా ఇస్తూ, వారి సమస్యలను పరిష్కరించేవాడు. .ఆ విధంగా, చుట్టుపక్కల ప్రజలు, పురుషులు, మహిళలు లేదా పిల్లలు అనే తేడా లేకుండా, అందరు అతనిని దయగల తండ్రిలా భావించేవారు.

పదవిదారులు ఇతరులతో ఏ విధముగా స్నేహపూర్వకంగా జీవించాలి, మరియు వారిని సంస్కరించాలి అని అంశాలకు ఇదే చక్కటి పద్ధతి. మిషనరీలు పద్యాలను కూడా కంఠస్థం చేయాలని వారు మిష్నరీలను సూచించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కవిత్వంలో సలహాలు ఉన్నందున వాటిని కూడ తప్పకుండా చదవాలని వారు సూచించేవారు. ఈ క్రమంలో వారు ఇలా తెలిపారు. "నేను ప్రతి రాత్రి ఖాసిదాను చదువుతాను, ఆపై నిద్రపోతాను"

కాబట్టి, ఇది మిషనరీలకు సలహాగా కూడా ఉపయోగపడుతుంది.

అతని జీవితంలో, అతని కుమార్తెలలో ఒకరు ఆమె ఒక గ్రామం నుండి రబ్వాకు వస్తున్న సమయంలో అమరులయ్యారు, మరియు అతను ఈ దుఃఖాన్ని చాలా ఓర్పుతో మరియు ప్రశాంతతతో భరించాడు. అతని మరొక కుమార్తె లండన్‌లో మరణించింది మరియు ఆ సమయంలో అతను అనారోగ్యంతో ఉన్నాడు. ఆమె మృతదేహాన్ని రబ్వాకు తీసుకొచ్చారు. ఆ సమయంలో, అతను మళ్ళీ ఈ దుఃఖాన్ని చాలా ఓపికతో భరించాడు, బదులుగా, అతను ఇతరులకు ఓపికగా ఉండాలని సూచించాడు. ఏది ఏమైనప్పటికీ, అతను అన్ని విధాలుగా విజయవంతమైన జీవితాన్ని గడిపాడు మరియు సుదీర్ఘ జీవితాన్ని గడిపాడు మరియు ఈ జీవితం కంటే తదుపరి నివాసం చాలా గొప్పదని తరచుగా చెబుతుండేవాడు. సర్వశక్తిమంతుడైన అల్లా స్వర్గంలో అతని స్థాయిని పెంచి, అతని సంతానంనకు తన సద్గుణాలను కొనసాగించే భాగ్యాన్ని కల్గించుగాకా!.

నేను నాయకత్వం వహించే తదుపరి అంత్యక్రియల ప్రార్థన ఘనాకు చెందిన యూసుఫ్ జరే గారిది. వీరు కొద్ది రోజుల క్రితం కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అమీర్ మరియు ఘనా యొక్క మిషనరీ ఇన్‌చార్జి మరణించిన వ్యక్తి మూసీ అని మరియు పవిత్రమైన అహ్మదీ అని రాశారు. అతను వివిధ పదవులను నిర్వహించాడు మరియు జమాత్‌కు సేవ చేయడానికి లెక్కలేనన్ని అవకాశాలను పొందాడు. అతను మృతి చెందే సమయంలో కూడ రెండు అహ్మదీ సీనియర్ హైస్కూల్ బోర్డులకు ఛైర్మన్‌గా కూడా పనిచేశాడు. అతను తాలిమ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశాడు. పదవీ విరమణకు ముందు, అతను పోట్సిన్ మరియు కుమాసిలోని అహ్మదీయ సీనియర్ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుడిగా కూడా పనిచేశాడు. యూసుఫ్ సాహిబ్ సదర్ మజ్లిస్ ఖుద్దమ్-ఉల్-అహ్మదీయా ఘనాగా కూడా సేవ చేసే భాగ్యంను పొందారు మరియు 1988లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ గారి ఘనా పర్యటనలో కూడా వారు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఘానాగా పనిచేశారు. అతను భద్రతా విభాగంలో గొప్ప సేవలను అందించాడు. మృతుడికి తాలిమ్ డిపార్ట్‌మెంట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి మరియు అహ్మదీ యువకుల విద్యను మెరుగుపరచడానికి ఎల్లప్పుడూ కృషి చేసేవాడు. అతని మనవళ్లలో ఒకరు మిషనరీ మరియు ప్రస్తుతం జమాత్‌కు సేవ చేస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి దయ మరియు క్షమాపణను ప్రసాదించుగాక!.

తదుపరి ప్రస్తావన ఘనాకు చెందిన అల్-హాజ్ ఉస్మాన్ బిన్ ఆదమ్ గారిది. ఇటీవలే 81 ఏళ్ల వయసులో ఆయన కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అతని గురించి, అమీర్ మరియు మిషనరీ-ఇన్‌చార్జి ఇలా వ్రాశారు: "అతను వాసియత్ సంస్థలో సభ్యుడు మరియు చాలా పవిత్రమైన అహ్మదీ. అతను తన రోజువారీ ప్రార్థనలను సల్పేవారు మరియు తన ఆర్థిక విరాళాలను క్రమం తప్పకుండా చెల్లించేవాడు. అతను జమాత్‌సేవలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవాడు. ఖిలాఫత్ పట్ల నిజంగా అంకితభావంతో ఉండేవాడు మరియు తన పిల్లలలో కూడ ఇదే అభిరుచిని పెంపొందించడానికి కృషి చేశాడు. అతను తన పిల్లల ధార్మిక మరియు లౌకిక జ్ఞానంపై ఎక్కువగా దృష్టి పెట్టాడు. పవిత్ర ఖురాన్‌ను ఫాంటి భాషలోకి అనువదించడంలో కూడా ఆయన పెద్ద పాత్ర పోషించారు. అతను పవిత్ర ఖురాన్‌ను ఫాంటి భాషలోకి అనువదించాడు మరియు ఇందులో పెద్ద పాత్ర పోషించాడు. మృతుడు చాలా ఓపికగా ఉండేవాడని, ఎంతో ప్రేమగా వ్యవహరించేవాడని ఆయన భార్య చెబుతోంది. 2012లో అల్లా దయ వల్ల హజ్ చేసే అవకాశం లభించింది. అతను పవిత్ర ఖురాన్ ఎలా చదవాలో జమాత్ సభ్యులకు నేర్పించాడు. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాకా! మరియు అతని సంతానంనకు అతని మంచి పనులను కొనసాగించేలా చేయుగాకా!. ఆమీన్.

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మని పర్యటన.

**(నివేధిక: సెప్టెంబర్ 10, 2023 ఆదివారం)**

---

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 5 గంటల 50 నిమిషాలకు మస్జిద్‌కు చేరుకొని ఫజర్ నమాజ్‌ను చదివించారు. నమాజ్ చదివించిన తరువాత హుజూర్ గారు తమ నివాసానికి తిరిగి వెళ్ళిపోయారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ గారు వివిధ దేశాలకు చెందిన జమాఅత్‌ల నుండి వచ్చి లేఖలను, నివేధికలను, ఉత్తరాలను పరిశీలించారు. ఆపై వాటికి తగిన విధముగా సూచనలు ఇచ్చారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు తమ కార్యాలయ మునకు చెందిన వివిధ శాఖల పనుల పూర్తి చేయుటలో నిమగ్నమయ్యారు.

కార్యక్రమము ప్రకారం మొట్టమొదటి సారిగా హుజూర్ అన్వర్‌ను చూడడానికి వచ్చిన మహిళలతో సామూహిక భేటిని నిర్వహించడం జరిగింది.

జమాఅత్ సభ్యులతో సామూహిక భేటి:

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 11 గంటలకు హాల్‌లోకి విచ్చేసారు. ఆపై సామూహిక భేటి కార్యక్రమమును ప్రారంభించారు. 60 మంది మహిళలు ఉన్నారు. వీరందరు జర్మనీ దేశానికి చెందిన వివిధ ప్రాంతపు మహిళలు.

ఒక మహిళ "హుజూర్ నేను రబ్వా నుండి వచ్చాను, 3 నెలలు ఇక్కడ ఉంటాను. ఆ తరువాత రబ్వాకు వెళ్ళిపోవలసి ఉన్నది. నా కుమారుడు మురబ్బిగా సేవలందిస్తున్నాడు. అతని కొరకు దుఆలు చేయండి." అని విన్నవించుకున్నది. అందుకు హుజూర్ అన్వర్ "అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా! " అని దుఆ పదాలను పలికారు.

ఒక యువతి " హుజూర్ ! నేను మాస్టర్ డిగ్రి కోసం ఇక్కడి వచ్చాను. " అని విన్నవించుకోగా, హుజూర్ అన్వర్ గారు "పాకిస్తాన్‌లో మాస్టర్ డిగ్రి అందుబాటులో లేదా? అని " అడిగి తెలుసుకున్నారు.

మరొక యువతి " హుజూర్! నేను ఐటిలో మాస్టర్ డిగ్రి కోసం ఇక్కడి వచ్చాను అని " విన్నవించుకోగా, హుజూర్ అన్వర్ గారు " నీవు ఎవరి కూతురువి?, నీ ఖర్చును ఎవరు భరిస్తున్నారు?, ఇక్కడ ఎవరి వద్ద ఉంటున్నావు? అని" అడిగారు. అందుకు ఆ యువతి "నేను మా మేనత్త వద్ద ఉంటున్నాను " అని సమాధానం ఇచ్చింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ మరి కొన్ని వివరాలు అడుగగా, ఆ యువతి " నేను ఇక్కడే ఉండాలా? లేక వెళ్ళిపోవాలా? అని ఇంకా నిర్ణయించుకోలేదు అని " సమాధానం ఇచ్చింది.

ఒక నూతన అహ్మదీయ్యా యువతి " నేను ఖర్దిస్ దేశానికి చెందిన బాలికను, కాని ప్రస్తుతం జర్మనీలో ఉంటున్నాను. ప్రస్తుతం నా వయస్సు 17 సంవత్సరాలు. జల్సాలో పాల్గొనడానికి వచ్చాను " అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ అన్వర్ గారు " తల్లిదండ్రుల చేత వ్యతిరేకించబడుతున్న యువతివి నీవేనా?, ఇప్పుడే తల్లిదండ్రులకు చెప్పవద్దని నేను చెప్పింది నీకేనా? అని " అడిగి తెలుసుకున్నారు.

ఒక మహిళ " హుజూర్ నేను రబ్వా నుండి వచ్చాను. నా కుటుంబం పాకిస్తాన్‌లో ఉన్నది. దుఆలు చేయండి " అని విన్నవించుకున్నది. అందుకు హుజూర్ అన్వర్ గారు " మీ కుటుంబాన్ని విడిచిపెట్టి ఎందుకు వచ్చావు? మిగిలిన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద లేదా?, కేవలం నీకు ఒక్కదానికే ఆపద ఉన్నదా? " అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మరొక మహిళ " హుజూర్ ఫైసలాబాద్‌లో 6 నెలల నుండి నా కొడుకు జైలులో ఉన్నాడు. తెలివి తేటలు చాలా తక్కువగా ఉన్నాయి. అతని కోసం దుఆ చేయండి" అని విన్నవించున్నది. అందుకు హుజూర్ గారు " అల్లాహ్ తాలా కరుణించుగాకా! " అని దుఆలతో కూడిన పదాలను పలికారు.

మరొక యువతి " హుజూర్ ! నేను పిఎచ్‌డి చేయడానికి పాకిస్తాన్

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

నుండి వచ్చాను. ఇక్కడ జర్మనీ అర్మ్డ్ ఫోర్స్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించు తున్నాను " అని విన్నవించుకున్నది.

మరొక యువతి " హుజూర్ ! నా నిఖా అయ్యింది. ప్రస్తుతం నేను పరిశోధన శాఖలో పరిశోధనలు చేస్తున్నాను అని " విన్నవించుకున్నది. అందుకు హుజూర్ అన్వర్ గారు " నిఖా జరిగినప్పుడు వివాహం చేసుకోని రావచ్చును కదా!. పరిశోధనలు తరువాత కూడ చేయవచ్చును " అని సూచించారు.

మరొక నూతన అహ్మదీయురాలు ఇలా విన్నవించుకున్నది. హుజూర్ నేను 2012లో ఇక్కడికి వచ్చాను. ప్రస్తుతం ఒక ఫార్మిస్టుగా పని చేస్తున్నాను.

హుజూర్ అన్వర్ గారు సదర్ సాహిబా లజ్నా జర్మనీని ఉద్దేశించి ఇలా అన్నారు. వివాహం కాని యువతులకు త్వరగా సంబంధాలను కుదుర్చండి.

మరొక యువతి ఇలా విన్నవించుకున్నది. హుజూర్ నేను 3 సంవత్సరాలకు పూర్వం జర్మనీకి వచ్చాను. వివాహ బంధం కొనసాగనందున ప్రస్తుతం నేను నా బంధువుల వద్ద ఉంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ సదర్ లజ్నాను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. ఈ యువతికి మరల వివాహ సంబంధం చూడండి.

మరొక యువతి ఇలా విన్నవించుకున్నది. హుజూర్ మేము మీ నుండి ఏదైన శుభమును పొందవచ్చునా?. అందుకు హుజూర్ అన్వర్ ఇలా అన్నారు. ఒకవేళ విద్యను అభ్యసించుచున్నచో ఇక్కడి రమ్ము. మరల ఇలా తెలిపారు. పాకిస్తాన్ నుండి విద్యాభ్యాసం కోసం వచ్చినవారు, ఇక్కడికి వచ్చి విద్యను కొనసాగిస్తున్నవారు కూడ ముందుకు రండి. హుజూర్ అన్వర్ ప్రేమతో వారందరికి పెన్నులను శుభప్రాయక బహుమానంగా అందించారు. బాలికలకు మాత్రం చాక్లెట్‌ను ఇచ్చారు.

మహిళల యొక్క ఈ కార్యక్రమపు భేటి 11 గంటల 25 నిమిషాలకు ముగిసి పోయింది.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌లోని పురుషుల ప్రాంగణంలోకి వచ్చారు. అచ్చట కార్యక్రమము మేరకు పురుషులతో కూడ ఒక భేటి కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. వారందరు కూడ మొట్ట మొదట హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యే భాగ్యమును పొందుతున్నారు. వారి సంఖ్య మొత్తం 200లకు పైబడి ఉన్నది.

హుజూర్ అన్వర్ ఇలా అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు సంవత్సరాల మధ్య కాలంలో వచ్చిన వారు ఎంత మంది ఉన్నారు?. అందుకు అక్కడ ఉన్నటు వంటి సభ్యులు తమ చేతులను పైకి ఎత్తినారు. ఆ తరువాత హుజూర్ రబ్వా, సియాల్కోట్, గుజ్రనవాలా, జిల్లాఫైసలా బాద్ మరియు సర్గోదా నుండి వచ్చిన జమాఅత్ సభ్యులను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

ఒక యువకుడు ఈ విధముగా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను నార్వాల్ నుండి వచ్చాను, వివాహం జరిగింది. ఒక కుమార్తే కూడ ఉన్నది. జాతీయత ధర్యాప్తు అంశంలో ఉత్తీర్ణుడని అయ్యాను. అందుకు హుజూర్ ఇలా అన్నారు. జాతీయత లభించినదా?. అయితే పిల్లలను పిలిపించుకో.

మరొక యువకుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను నా వ్యాజ్యములో విజయాన్ని సాధించాను. మాకు విడాకులు అయ్యాయి. అందుకు హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. హక్కు మెహర్ చెల్లించావా?. అప్పుడు ఆ యువకుడు హుజూర్ మొత్తం చెల్లించాను అని తెలిపాడు.

మరొక యువకుడు మునీబ్ అహ్మద్ ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను కరాచి నుడి మాస్టర్ చేయడానికి వచ్చాను. విద్యభ్యాసం తరువాత కూడ ఇక్కడే ఉండిపోవాలని ఆలోచిస్తున్నాను. అందుకు హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. వర్క్ పర్మిట్ లభించినచో ఇక్కడే ఉండుము. మరియు ఉద్యోగంను అన్వేషించుకొనుము.

మరొక మిత్రుడు ఈ విధముగా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను కరాచి నుండి వచ్చాను, పిల్లలు ఇక్కడే ఉన్నారు. కాని నేను తిరిగి వెళ్ళవలసి ఉన్నది. నేను అక్కడే పని చేస్తున్నాను. దైవ మార్గపు ఖైదిల కోసం దుఆలు చేయమని అభ్యర్థించుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు . అల్లాహ్ అనుగ్రహంను కురిపించుకాగా!.

అదే విధముగా లాహోర్ నుండి వచ్చినటువంటి ఒక యువకుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను పరీక్షలో ఉత్తీర్ణుడైనాను. ప్రస్థుతం పని కూడ చేసుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు 24 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నావు. ఇక వివాహం చేసుకొనుము.

రబ్వా నుండి వచ్చిన మరొక యువకుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ ! రబ్వాలో మాకు బట్టల దుఖానం ఉండేది. ఇక్కడ ప్రస్తుతం నేను నా పరీక్షలో ఉత్తీర్ణుడను కాలేదు. కుటుంబ సభ్యులు రబ్వాలో ఉన్నారు. అందుకు హుజూర్ అన్వర్ ఇల అన్నారు. ముందు వ్యాజ్యమును గెలిచి , ఆ తరువాత కుటుంబ సభ్యులను ఇక్కడికి పిలిపించుకొనుము.

మరొక యువకుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను రబ్వాలోని ఫజల్యే ఉమర్ ఆసుపత్రిలో పని చేస్తున్నాను. సేవకుడు, నిఖా జరిగింది. భార్య పాకిస్తాన్‌లో ఉన్నది. అందుకు హుజూర్ అన్వర్ ఇలా అన్నారు. జాతీయత పొందు పరీక్ష ఉత్తీర్ణుడవైనచో నీ భార్యను ఇక్కడికి పిలిపించుకో.

మరొక మిత్రుడు ఈ విధముగా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను నా కేసులో విజయం సాధించాను. అందుకు హుజూర్ అన్వర్ అలాగైనచో మరి నీవు నీ కుటుంబసభ్యులను పిలిపించుకొనుము.

మరొక మిత్రుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను నాలుగున్నర సస్త్రంటవత్సరాల ఇక్కడే ఉంటున్నాను. కేసును గెలువలదు, తిరిగి వెళ్ళమని నన్ను అంటున్నారు. అందుకు హుజూర్ అన్వర్ ఇలా అన్నారు. నేను తిరిగి వెళ్ళలేను అని వారికి చెప్పుము. మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. 5 నమాజ్‌లను భక్తి శ్రద్ధలతో సల్పుము. ఖుర్ఆన్ కరీంను పారాయణం చేస్తూ ఉండుము, ధర్మం కొరకు వచ్చారు. కావున అల్లాహ్ తాలాయే అవకాశములను ఏర్పాటు చేయును. దేవుని ఆదేశాలకు అనుగుణముగా జీవితాలను గడుపుతామని స్వచ్ఛమైన మనస్సుతో వాగ్దానము చేయండి. అల్లాహ్ తాలా సౌకర్యాలను కల్పిస్తాడు.

మరొక మిత్రుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను ఫైసలాబాద్ నుండి వచ్చాను. షకూర్ భాయి చష్మా జైలులో ఉన్నప్పుడు భోజనంను పంపించే వాడిని. నేను నా కేసును గెలిచాను. అప్పుడు హుజూర్ అన్వర్ అలాగైనచో మరి మీ కుటుంబ సభ్యులను పిలిపించుకొనుము.

మరొక మిత్రుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను రబ్వా నుండి వచ్చాను. అక్కడ ఖుర్బాని ఇచ్చినందుకు కేసు పెట్టారు. ఇక్కడ నా జాతీయతకు చెందిన కేఛ కూడ ఓడిపోయాను. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా అన్నారు. నీవు తిరిగి వెళ్ళకుము, అల్లాహ్ తాలాయే అనుగ్రహించును.

ఒక ఆఫ్రికన్ మిత్రుడు ఇలా విన్నవించుకున్నాడు. హుజూర్ నేను ఘానా నుండి వచ్చాను. ఇక్కడ మాస్టర్ చేస్తున్నాను. స్టడి విజాపై వచ్చాను. ఇక్రా ప్రాంతానికి చెందినవాడిని.

భేటి తరువాత కరాచి నుండి వచ్చిన ఒక మిత్రుడు ముఅజ్జజ్ అహ్మద్ గారు ఇలా తెలిపాడు. హుజూర్ అన్వర్ గారి ముఖములో అమితమైన తేజస్సు ఉన్నది. హుజూర్‌తో మాట్లాడలేదు కాని హుజూర్ ఎప్పుడైతే అల్లాహ్ అనుగ్రహించు గాకా ! అని అంటున్నారో అప్పుడు అద్భుతమైన మనశ్శాంతి, ప్రశాంతత లభిస్తుండేది.

అదే విధముగా నౌకోట్ సింధు నుండి వచ్చిన మరొక మిత్రుడు అసామ అయాజ్ గారు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూ ఇలా అన్నారు. నేను చాలా విషయాలను మాట్లాడాలి అని అనుకున్నాను. కాని హుజూర్ ను చూడగానే నా ఆలోచనలను అన్నియు మాయమైపోయాయి. శరీరంలో విద్యుత్ పరుగెత్తినట్లుగా అనిపించింది. ఇన్షా అల్లాహ్ ఇకపై నా సమస్యలన్నియు దూరమై పోతాయి.

రబ్వా నుండి వచ్చిన మరొక మిత్రుడు నుఅమాన్ అఫ్జల్ గారు ఇలా తెలిపారు. హుజూర్ అన్వర్ గారి ముఖములో ఎంతటి తేజస్సు ఉన్నదనగా మా చూపులు చేరేవికావు. నేను నా కుటుంబ సభ్యుల కోసం, నా తమ్ముని కోసం, అతని కేసు విజయం సాధించడం కోసం, అల్లాహ్ తాలా ప్రత్యేకంగా అనుగ్రహించడం కోసం దుఆ కోసం అభ్యర్థించాలని అనుకున్నాను.

గుజరాత్ నుండి జర్మనీకి వచ్చినట్టు వంటి యాసిర్ మహ్మూద్ గారు ఇలా తెలిపారు. ఈ రోజు అల్లాహ్ తాలా నా మనస్సులో ఉన్నటు వంటి ఎంతో పురాతన ఆకాంక్షను నెరవేర్చినాడు. ఈ రోజు హుజూర్‌ను కలిసే భాగ్యము లభించినది . రబ్వా నుండి వచ్చిన మరొక మిత్రుడు సారమ అహ్మద్ గారు ఇలా తెలిపారు. హుజూర్ అన్వర్ వైపు దృష్టిని మరల్చి చూడడం నా నుండి కాలేదు. నా చూపులు పైకి లేవలేక పోయాయి.

ఫైసలాబాద్ నుండి వచ్చిన మరొక మిత్రుడు నదీమ్ అహ్మద్ గారు ఇలా తెలిపారు. ఈ రోజే నా జీవితపు లక్ష్యము నెరవేరింది. హుజూర్ అన్వర్ ను కలవాలని నేను చాలా దుఆలు చేశాను. అల్ హందులిల్లాహ్ . ఈ రోజు ఆ భాగ్యము లభించింది. **(మిగిలిన భాగం తదుపరి సంచికలో)**

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఆస్ట్రేలియాకు చెందిన నాస్రాతుల్ అహ్మదియ్యుల ఆన్‌లైన్ భేటి.

దివి: 21 మార్చి 2021న ఆస్ట్రేలియాకు చెందిన 13 నుండి 15 సంవత్సరాలు గల 40 మంది నాస్రాతుల్ అహ్మదియ్యులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు.

భేటి కార్యక్రమపు ప్రారంభోత్సవంలో హుజూర్ అన్వర్ గారు ఆస్ట్రేలియాలో వచ్చిన వరదలను గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ (ఆస్ట్రేలియాలో) వరదలు వచ్చాయి. మీరందరు ఇక్కడికి ఎలా చేరుకున్నారు? అని అడిగారు. అందుకు లజ్నా ఇమా ఉల్లాహ్‌కు చెందిన ఒక సభ్యురాలు " హుజూర్ మేము ఏకమైన ఈ మస్జిద్‌కు మూడు వైపుల కూడ వరద నీరు ఉన్నది. మరోవైపు రోడ్డు ఉన్నా కూడ దానిపై కూడ వర్షపు నీరు ప్రవహిస్తున్నది" అని సమాధానం ఇచ్చింది. అందుకు హుజూర్ అన్వర్ గారు ఆవేదనను వ్యక్తపరుస్తూ " ఇక్కడికి వచ్చిన ఈ బాలికలు తిరిగి ఇంటికి వెళ్ళగలరా? లేక రాత్రి వేళ ఇక్కడే బస చేస్తారా?" అని అడిగారు. అందుకు లజ్నా ఇమా ఉల్లాహ్‌కు చెందిన ఒక సభ్యురాలు " హుజూర్ ఈ నిర్ణయం క్లాస్ తరువాత ఉన్న పరిస్థితులను బట్టి తీసుకుంటాము. " అని చెప్పింది. అందుకు హుజూర్ అన్వర్ గారు " అలాగైనచో మరి రాత్రికి దుప్పట్లు, చెద్దర్లు ఉన్నాయా? " అని అడిగారు. అందుకు ఆ సభ్యురాలు " దుప్పట్లు, చెద్దర్ల ఏర్పాటు ఉన్నది" అని సమాధానం ఇచ్చింది. అప్పుడు హుజూర్ అన్వర్ గారు మరల " ఒకవేళ బాలికలు ఇక్కడే రాత్రి బస చేసినచో ఉదయం వేళ వారికి టిఫిన్‌కు ఏమైన దొరుకుతాయా? లేక వరదల కారణంగా టిఫిన్‌కు ఇబ్బంది ఏర్పడుతుందా?" అని అడిగారు. అందుకు ఆ సభ్యురాలు " హుజూర్ టిఫిన్‌కు తగిన ఏర్పాట్లు కూడ అందుబాటులోకి వస్తాయి ఇన్షా అల్లాహ్ " అని సమాధానం ఇచ్చింది. (అందుకు హుజూర్ అన్వర్ గారు సంతృప్తిని వ్యక్త పరుస్తూ చిరునవ్వు చిందించారు).

ఈ కార్యక్రమంను పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క పఠనంతో ప్రారంభించగా, తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను (హదీస్) చదివి వినిపించారు. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఒక ఉపదేశాన్ని చదివి వినిపించడం జరిగింది. ఆ తరువాత ఒక పద్యాన్ని వినిపించారు. ఒక గంటపాటు కొనసాగిన ఈ కార్యక్రమములో నాసిరాతుల్ అహ్మదియ్యులకు హుజూర్ అన్వర్ గారిని కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకునే భాగ్యం లభించింది.

ప్రశ్న: 'ప్రియమైన హుజూర్! పురుషులు అందుబాటులో లేని సమయంలో ఏ మహిళ అయినా ఖుర్బాని జంతువును కోయవచ్చునా?" అని ఒక బాలిక ప్రశ్నించింది.

సమాధానం: "అఁ , నీవు కూడ కోయవచ్చును. ఒకవేళ నీలో ఖుర్బాని జంతువును కోసేఅంత ధైర్యం ఉన్నచో నీవు కూడ ఖుర్బాని జంతువును కోయవచ్చును. ఇందులో ఎలాంటి సమస్య లేదు. కాని గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా కత్తి చాలా పదునుగా ఉండాలి. పూర్తి బలాన్ని ఉపయోగించి కోయాలి. తద్వారా జంతువుకు ఎలాంటి బాధ కల్గకూడదు. వేగంగా ఒకేసారి దానిని కోయాలి. అందుకే ఒకవేళ నీకు అంత ధైర్యం ఉన్నచో తప్పకుండా కోయవచ్చును." అని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సమాధానం ఇచ్చారు. (హుజూర్ అన్వర్ చిరునవ్వు చిందిస్తూ), కేవలం పురుషులే ఖుర్బాని జంతువును కోయాలని నీతో ఎవరు అన్నారు? అని అడిగారు.

ప్రశ్న: "పాఠశాల విద్యతో పాటు ధార్మిక విద్యను ఏ విధముగా కొనసాగించ వచ్చును?" అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా సమాధానం ఇచ్చారు.

సమాధానం: మీరు ముందుగా ఎక్కువ సమయాన్ని పాఠశాల విద్య కోసం కేటాయించాలి. ఒక గంట లేదా ఆరగంట సమయం నాసిరాతుల్ అహ్మదియ్య సెలబస్ కోసం లేదా ఇస్లామీయ బోధనలతో కూడిన పుస్తకాలను చదవడానికి కేటాయించినచో సరిపోతుంది. అందుకే ఒక గంట లేదా రెండు గంటల సమయం ఎంత సమయం పాఠశాల విద్యకు చెందిన హోమ్‌వర్క్‌కు వెచ్చించ వలెనో అంత సమయాన్ని వెచ్చించవలెను. ఆ తరువాత ఒక గంట లేదా అరగంట సమయాన్ని ధార్మిక విషయాలను తెలుసుకోవడానికి వెచ్చించినచో సరిపోతుంది. ఈ విధముగా మీ పాఠశాల విద్యతో పాటు ధార్మిక విద్య రెండింటి హక్కును చెల్లించవచ్చును.

ప్రశ్న: " హుజూర్ అన్వర్ సహ్‌రీ మరియు ఇఫ్తారీలో ఎలాంటి ఆహారాన్ని తీసుకోవడాన్ని ఇష్టపడుతారు?" అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చారు.

సమాధానం: నేను సాధారణంగా రోజు చేసే టిఫిన్‌నే సహ్‌రీ కోసం భుజిస్తాను. రాత్రి భోజనానికి ఇష్టపడే వంటకాలనే ఇఫ్తారీలో భుజిస్తాను. ఇది అఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయం. సాధారణంగా నేను ఇఫ్తారీలో ఖర్జూరనే తీసుకుంటాను. సాధారణంగా కొందరు అనవసరమైన వంటకాలను భుజిస్తుంటారు. ఉదా॥సమోస, పకోడి, చాట్ వంటి పిండి పదార్థాలను తీసుకుంటారు. నేను మాత్రం ఇలాంటి అనవసర పదార్థాలను అస్సలు భుజించను. ఇఫ్తారీ తరువాత ఇబ్బంది కల్గించే విధముగా లేక ఉదయం వేళ సహరి కోసం మేల్కోవడంలో ఇబ్బంది కల్గే విధముగా కూడ నేను భుజించను. అందుకే ఒక క్రమబద్ధమైన అలవాటు ఉండాలి. హుజూర్ అన్వర్ గారు మరల ఇలా అన్నారు: రమజాన్ ఉపవాసాలలో సహ్‌రీ మరియు ఇఫ్తారీలలో ప్రత్యేకమైన వంటకాలను తప్పకుండా భుజించాలని ఒక సమాజిక సాంప్రదాయాన్ని ఏర్పాటు చేసుకున్నాము. ఈ విధముగా ఒకవైపు మనం అనవసరమైన ఖర్చులను పెంచుకుంటాము. పైగా కడుపులో కూడ గడబిడలు. ఈ విధముగా ఉపవాసం ఉన్నచో ఆ రోజంతయు మీకు నీరసంగానే ఉంటుంది. మీరు సాధారణ రోజులలో తీసుకునే ఆహారంతోనే సహ్‌రి మరియు ఇఫ్తారీలు చేసినప్పుడు, దానికి తోడుగా మీరు చేసే వృధా ఖర్చులను పూర్తిగా తగ్గించుకొని ఆ నగదును దానధర్మాల కోసం ఖర్చు చేసినప్పుడే మీకు నిజమైన ఉపవాసపు మాదుర్యం లభిస్తుంది.

ప్రశ్న: " విశ్వాసుని కొరకు ఈ ప్రపంచం ఒక కారాగారం అని అవిశ్వాసుని కొరకు ఈ ప్రపంచం ఒక స్వర్గమని ఉన్న హదీస్‌ను ఆధారం చేసుకొని హుజూర్! ఒకవేళ ఒక వ్యక్తి తన ధార్మిక విధులను నెరవేర్చుకుంటూ ఈ ప్రాపంచిక వస్తువుల నుండి సౌకర్యాన్ని సుఖాన్ని పొందినచో అతడు నిష్టాపరుడు కదా?" అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చారు.

సమాధానం: " ఈ హదీస్ యొక్క అర్థమేమనగా, ఒక నిష్టాపరత గల మానవుడు ధార్మిక బోధనలపై, ఆరాధానలపై, ధార్మిక విధుల నిర్వాహణపై ప్రాపంచిక వస్తువులకు ఏ మాత్రం ప్రాధాన్యతను ఇవ్వడు. ఒకవేళ మీరు ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇస్తున్నారు, 5 పూటల నమాజ్‌లను పూర్తి శ్రద్ధతో సల్పుచున్నారు, మీ నమాజ్‌లను భక్తి శ్రద్ధలతో సల్పుతున్నారు, ఇస్తాఘ్‌ఫారుల్ చేస్తున్నారు, అల్లాహ్ తాలాను రోజంతయు గుర్తు చేసుకుంటు న్నారు, చెడు పనులకు దూరంగా ఉంటున్నారు, వీటికి తోడుగా ఉధ్యోగాలు చేసుకుంటున్నారు, ధర్మబద్ధమైన ఆధాయంను సంపాదించుకుంటున్నారు, ఒకవేళ ధనమును సంపాదిస్తున్నప్పుడు, ప్రాపంచిక వస్తువులతో సౌకర్యాన్ని పొందుతున్నారు , మీరు మీకు ఇష్టమైన వాహనాలను వాడుకుంటున్నారు, మీకు నచ్చిన దుస్తువులు ధరిస్తున్నారు, మీరు కోరుకున్న ఇంట్లో ఉంటున్నారు. ఇవన్నియు నేటి కాలపు జీవితాన్ని గడపడానికి కావలసిన వస్తువులు. ఇవి మీకు సౌకర్యాన్ని , సౌలభ్యాన్ని అందిస్తుంటాయి. మీరు వాటి నుండి అనుభూతిని, ఆనందాన్ని పొందుతారు. కాని మీరు కేవలం ఈ వస్తువుల కోసమే పరుగెత్తకూడదు. అలా పరుగెత్తుతూ అల్లాహ్‌ను మర్చిపోయే పరిస్థితి రాకూడదు. ఒకవేళ మీరు అల్లాహ్ తాలాను గుర్తు చేసుకుంటూ ఈ వస్తువులను సాధించుకొనుచున్నచో, మీ జీవితాలను మీ కోసం, మీ పిల్లల కోసం సౌకర్యవంతముగా తీర్చి దిద్దుకొనుచున్నచో ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఈ హదీస్ యొక్క అర్థమేమనగా, ఎవరైతే ఈ ప్రపంచాన్ని శాశ్వతమని భావించుకుంటున్నారో, దేవున్ని హక్కులను చెల్లించకుండా ఉంటారో అలాంటి వారి కొరకు ఈ ప్రపంచం ఒక నరకంలా మారిపోతుంది. చూడడానికి ఇది స్వర్గంలా కనిపించినా అల్లాహ్ తాలా దృష్టిలో ఇది నరకంలాగే ఉంటుంది. హుజూర్ అన్వర్ మరల ఇలా వివరించారు: వాటి అన్నింటికి భిన్నముగా ఒక వ్యక్తి ఎల్లప్పుడు దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించు వాడై ఉంటాడు. అదే విధముగా అల్లాహ్ తాలా యొక్క ఇతర అనేక ఆదేశాలను



Love for All
Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

కూడ పాటించు వాడై ఉంటాడు. నిజానికి అతని కొరకు ఈ ఆదేశాలు ఉన్నవి ఉన్నట్లుగా ఆచరించాలని చూసినచో కష్టతరమవుతుంది. కొన్ని సందర్భాలలో ఇబ్బంది కూడ కల్గుతుంది. అలాంటి వారి కొరకు ఈ ప్రపంచం నరకంలా ఉ ంటుందని ప్రజలు భావిస్తుంటారు. కాని అల్లాహ్ తాలా మాత్రం ఇలాంటి వారు ప్రళయ దినమున తమ కోసం స్వర్గాన్ని సిద్ధం చేసుకుంటున్నారని తెల్పుచున్నాడు. అందుకే మీరు ఈ ప్రాపంచిక సామాగ్రితో, సాధానలతో లాభాన్ని, ప్రయోజనాన్ని పొందుచూ కూడ మీరు దేవుని హక్కులను అతని ఆదేశాలను పాటించాలనే ఆలోచనలను కల్గియుండాలి. " అని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సమాధానం ఇచ్చారు.

ప్రశ్న: "ఒక వ్యక్తి అహ్మదియ్యత్‌ను విశ్వసించి, అహ్మదియ్య బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నాడు. కాని అతడు బైఅత్ చేయలేదు. ఇలాంటి పరిస్థితులలో అతడు లేదా ఆమే ఆహ్మదీయులు అనడానికి అర్హులా? కాదా?" అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధమైన సమాధానంను ఇచ్చారు.

సమాధానం:- ఒకవేళ అతడు అహ్మదియ్యత్‌ను విశ్వసించుతున్నాను అని ప్రకటించుకుంటూ బైఅత్ చేయడం లేనిచో దాని అర్థం అతడు జమాఅత్‌లో చేరడానికి కావాలసిన నిబంధనల నుండి దూరంగా ఉండాలను కుంటున్నాడు. తనను విశ్వసించు ప్రతివ్యక్తి బైఅత్ చేయాలని, అప్పుడే అతడు జమాఅత్‌లో భాగస్వాముడవుతాడనని, పూర్తి స్థాయిలో జమాఅత్ ఒడిలోకి చేరుతాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తెలిపారు. ఆ తరువాత అతడు జమాఅత్ నియమ నిబంధనలను అనుసరించి పూర్తి స్థాయిలో అనుసరించడానికి ప్రయత్నిస్తాడు. ఒకవేళ అతడు నేను అహ్మదియ్యత్‌ను విశ్వసించుతున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాతు వస్సలాం గారు సత్యవంతులని విశ్వసించుచున్నాను. తరువాత కాలంలో అవతరించ వలసిన వాగ్దాత అవతారులు కూడ వారే అని విశ్వసించుతున్నాను. వీరి గూర్చియే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తలను అందించారని ప్రకటిస్తూనే అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి హస్తాలపై బైఅత్ చేయకుండా వారి ఖలీఫాల చేతులపై బైఅత్ చేయకుండా అతడు ఒక విధానంను అనుసరించి జమాఅత్‌లో పాల్గొననిచో అప్పుడు మనం అతనిని ఒక మంచి వ్యక్తి అని చెప్పుకుంటాము కాని అతనిని మాత్రం అహ్మదీయుడని చెప్పుకోలేము. బైఅత్ చాలా తప్పనిసరి. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ తీసుకునేవారని కూడ తెల్పడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు కూడ బైఅత్ తీసుకున్నారు. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ప్రారంభించినటు వంటి ఒక గొప్ప వ్యవస్థ. బైఅత్ చేసినప్పుడు మాత్రమే బైఅత్ నిబంధనలకు అనుగుణముగా నడుచుకోగలరు. ఇందుకోసమే బైఅత్ కొరకు కూడ కొన్ని నిబంధనలు ఉంటాయి. మీరు బైఅత్ చేసినప్పుడు వాటిని కూడ తప్పకుండా ఆచరించవలసి ఉంటుంది. ఒకవేళ బైఅత్ చేసిన తరువాత కూడ మీరు ఆ నిబంధనలను పాటించనిచో అప్పుడు మనం వారు కేవలం నోటితో బైఅత్ చేశాడు కాని వారు బైఅత్ అసలైన బోధనలకు అనుగుణముగా నడుచుకోవడం లేదు అని అనగలము. అందుకే ఒకరు బైఅత్ చేసి కూడ బైఅత్ నిబంధనలను పూర్తి చేయనిచో అతడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని విశ్వసించు నిబంధనలను పూర్తి చేయడం లేదు అని చెప్పుకోగలము. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు. ఇందుకోసమే నేను బైఅత్ నిబంధనల ఆధారంగా ప్రసంగాల పరంపరను ప్రారంభించాను. ఇతర కొన్ని సందర్భాలలో కూడ ఆయా నిబంధనలను గూర్చి ప్రసంగించాను. మీరు నా ఆ బైఅత్ నిబంధనల పుస్తకాన్ని చదవాలి. అప్పుడే మీకు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన తరువాత మరియు బైఅత్ చేసిన తరువాత మీపై ఎలాంటి బాధ్యతలు ఉన్నాయో తెలుస్తుంది. "

ప్రశ్న: నేను నా తోటి విద్యార్థురాళ్ళకు దైవ ఉనికి ఆధారం కొరకు ఎలాంటి సాక్ష్యాలను ఇవ్వాలి? అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం: -మత విషయంలో అనుమానాలకు పాల్పడుచున్నవారికీ నాస్తికులకు తమ స్వీయానుభూతి గల దుఆల ఆమోదిత ఘట్టాలను గూర్చి వినిపించాలి. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు ఆ బాలికను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడైన నీ దుఆలు ఆమోదించబడ్డాయా? అని అడిగారు. అందుకు ఆ బాలిక హుజూర్ ఆమోదించబడ్డాయి అని సమాధానం ఇచ్చింది. అందుకు హుజూర్ అన్వర్ గారు "అలాగైనచో నీవు నీ స్నేహితురాళ్ళకు నేను అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశాను. అతడు నా దుఆలను ఈ విధముగా ఆమోదించాడు అనే విషయాన్ని చెప్పాలి, త ద్వారా అల్లాహ్ తాలా ఉన్నాడు అని ఋజువు అవుతుంది. మీరు మన దేవుడు (హమార ఖుదా) అనే పుస్తకాన్ని కూడ చదవాలి. మీకు ఆ పుస్తకంలో దేవుడు ఉన్నాడనడానికి చాలా ఆధారాలు లభిస్తాయి. ఆ తరువాత మీరు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి దైవ ఉనికి కోసం 10 నిదర్శనాలు అనే పుస్తకాన్ని చదవాలి. అన్నిటి కంటే ముఖ్యమైన విషయమేమనగా మీరు మీ ఉ దాహరణలను ఇవ్వాలి. నేను దేవునిపై పూర్తి విశ్వాసాన్ని కల్గియున్నాను. నేను ఎప్పుడు దేవునితో దుఆ చేసిన కూడ అతడు నా దుఆలను ఆలకిస్తాడు. ఆ దుఆల ఆమోదితము కూడ నా విశ్వాసాన్ని ఇంకా పటిష్టం చేస్తుంది అని చెప్పాలి" అని తెలిపారు.

ప్రశ్న:- ఒక బాలిక తలపై స్కార్ఫ్ ధరించడాన్ని గూర్చి ప్రశ్నించగా అందుకు సమాధానంను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా ఇచ్చారు.

సమాధానం:-ఒకవేళ ఇతరులు ఎవరైన నీవు ఎందుకు స్కార్ఫ్‌ను ధరించావు ? అని అడిగినచో నీవు వారికి "మా మతం యొక్క ప్రాథమిక బోధన సంస్కారం. కావున మేము ఎల్లప్పుడు సంస్కార వంతమైన దుస్తువులనే ధరిస్తుంటాము. అందుకే మేము తలపై స్కార్ఫ్‌ను చుట్టు కుంటాము. ఇలా చుట్టుకోవడం కూడ సంస్కార వంతమైన వస్త్రాలంకరణలో భాగవే అనబడుతుంది. అందుకే పూర్వపు కాలంలో క్రైస్తవ నన్స్‌లు కూడ తలపై స్కార్ఫ్‌లు ధరించేవారు. నేడు కూడ చర్చీలలో ఇలాగే ధరిస్తుంటారు. దీని ద్వారా కూడ స్కార్ఫ్ ధరించడం అనేది సంస్కారవంతమైన వస్త్రాలంకరణ అని అర్థమవుతుంది. అందుకే మేము కూడ స్కార్ఫ్‌ను ధరిస్తాము" అని సమాధానంను ఇవ్వండి అని అన్నారు.

ప్రశ్న: హైస్కూల్ విద్య ఒత్తిడిని ఏ విధముగా తట్టుకోగలము? ఉ న్నత విద్యను మంచిగా ఏ విధముగా అభ్యసించగలము?. అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ గారు ఈ విధముగా సమాధానంను ఇచ్చారు:

సమాధానం:- రేపు నేర్పించే పాఠాలను ఈ రోజే ఇంట్లో చదువుకొని వెళ్ళాలి. అప్పుడు టీచర్ క్లాస్‌లో పాఠం చెబుతున్నప్పుడు నీవు సులువుగా అర్థం చేసుకోగలవు. ఇంటికి వచ్చిన తరువాత మరల ఆ పాఠాన్ని ఒకటికి రెండు సార్లు చదువుకోవాలి. అలా చేసినచో మీపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. ఆ తరువాత అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి. మీరు చేయు దుఆలలో అల్లాహ్ తాలా ఈ పనిని మా కోసం సులువు చేయుము అని దుఆ చేయాలి. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: విద్యార్థులు తమ 5పూటల నమాజ్‌లలో తమకు విజయాన్ని చేకూర్చమని దుఆలు చేయాలి. ఈ విషయం కూడ విద్యార్థులకు మనశ్శాంతిని కల్గిస్తుంది. వారి చదువుపై గల ఒత్తిడి మరియు ఆందోళన కూడ దూరం అవుతుంది. మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఈ రెండు ఖుర్ఆన్ దుఆలను పదే పదే చదువుకోవాలి. రబ్బిజిద్‌ని ఇల్మాన్ మరియు రబ్బిష్‌రహ్‌లి సద్‌రీ వ యస్సర్‌లీ అమ్‌రీ వహ్‌లుల్ ఉఖ్‌దతన్ మిన్ ల్లిసానీ యఫ్‌ఖహూ ఖౌలి లను క్రమం తప్పకుండా దుఆలు చేయాలి.

ప్రశ్న: మానవులకు నష్టాన్ని కల్గించే మద్యపానాన్ని అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మం కంటే ముందు ఎందుకు నిషేదించలేదు? అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం:- ఇస్లాం కంటే ముందు ప్రజలు మక్కాలో ఎలాంటి అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మధ్యాన్ని సేవించేవారు. అధికులు మధ్యపు మత్తులో తూళుతుండేవారు. అయినా కూడ ఆ కాలంలో మధ్యాన్ని ఇష్టపడని వారు కూడ కొంత మంది ఉండేవారు. మధ్యపానం మంచి అలవాటు కాదని వారు ఇస్లాం కంటే పూర్వము కూడ భావించేవారు. అందుకే వారు ఎన్నడు మధ్యాన్ని సేవించలేదు. దీని ద్వారా తెలియునదేమనగా మధ్యపానం మంచిది కాదని, నష్టాన్ని కల్గుస్తుందని ఇస్లాం కంటే పూర్వము కూడ ప్రజలు భావించేవారు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. ఆ తరువాత కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఇస్లామీయ బోధనలను అవతరించ సాగాయి. ఆ తరువాత ఇస్లాం ఒక సంపూర్ణ ధర్మముగా వెలిసింది. దేవుడు కూడ తెలిపాడు: మానవునిపై చెడు ప్రభావాన్ని దాల్చునట్టి ఏ వస్తువును కూడ కొద్ది మొత్తంలోనైన ఉపయోగించకూడదని ఆదేశం అవతరించింది. ఈ కారణం చేతనే మనలను మధ్యం సేవించకూడదని ఖుర్ఆన్ కరీంలో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 28 - APR - 2024 Issue No - 17

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

స్పష్టమైన ఆదేశం గలదు. ఎందుకనగా వాటి వలన మానవుడు తమ విజ్ఞతను, వివేకాన్ని కోల్పోతాడు. పైగా అతడు తన ఆరాధనలలో, దుఆలలో మనస్సును కేంద్రీకరించలేక పోతాడు. అదే విధముగా ఇతరులతో ఉన్నటు వంటి రోజువారి సంబంధాలు కూడ దెబ్బ తింటాయి.

ప్రశ్న:– శవాన్ని పూడ్చిపెట్టడం మంచి పద్దతియా? లేదా కాల్చి బూడిద చేయడం మంచి పద్దతియా? ఈ విషయంలో మనం ముస్లిమేతరులకు ఏ విధముగా నచ్చజెప్పగలము?. అని ఒక బాలిక అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం: ఇస్లాం ప్రకారంగా చూసినచో శవాన్ని ఒక వస్త్రంలో చుట్టి, దానిని ఒక దుప్పటిలో భద్రపర్చి సమాధిచేయాలి. ఆపై ఒక పేరు పలకను పెట్టించాలి. ఆ తరువాత నుండి వారిని గుర్తుపెట్టుకోవాలి. అంతేగాని శవాన్ని కాల్చి బూడిద చేయకూడదు. ఇదే మంచి పద్దతి. ఆ శవాన్ని అలాగే ఉంచాలి. ఆ తరువాత మిగిలిన వ్యవహారాలన్నింటిని అల్లాహ్‌కు వదిలి వేయాలి. కొంత కాలం తరువాత ఆ శవం స్వయముగా కుళ్ళిపోతుంది. ఎముకలు మిగిలిపోతాయి. ఇవి ఇస్లామీయ బోధనలు. పురాతన కాలం నుండి ఇలాగే కొనసాగుతూ వస్తుంది. మరల హుజూర్ అన్వర్ గారు ఇలా తెలిపారు: ప్రజలందరు ఇతర మతస్థుల ఆచార వ్యవహారాలను తప్పకుండా గౌరవించాలి. అంతేగాని పరస్పరం భిన్నాభిప్రాయాలను వ్యక్తపర్చుకుంటూ రాగద్వేషాలను పెంచుకుంటూ ఒకరి నుండి మరొకరు విడిపోకూడదు. ఒకరు మరొకరి ఆచార వ్యవహారాలను చులకన చేయకూడదు, హేళన చేయకూడదు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ప్రతీ మతంలో శవాన్ని గౌరవించే విధానం భిన్నముగా ఉంటుంది. శవాన్ని పూడ్చిపెట్టడం ఇస్లామీయ పద్దతి. ఒకవేళ మనం ఇతరులతో చర్చించకుండా ఉన్నచో, వారి బోధనలను దూషించకుండా ఉన్నచో వారు మనతో ఎందుకు దురుసుగా వ్యవహరిస్తారు. మన మతం గురించి చెడు అభిప్రాయాలను ఎందుకు వ్యక్తపరుస్తారు?. మన మతపరమైన బోధనలపై ఆరోపణలు ఎందుకు చేస్తారు?. మీరు ఇలాంటి అంశాలపై చర్చలు చేయకుండా ఒకరు మరొకరి ఆచార వ్యవహారాలను గౌరవించుకుంటూ మత సామరస్యతను నెలకొల్పాలి. ఒకరు మరొకరిని గౌరవించుకోవాలి. అందరు కలిసి మెలసి జీవించడానికి ఇదొక మంచి విధానం.

ఈ కార్యక్రమం మధ్యలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ఆస్ట్రేలియా మరియు ప్రత్యేకించి సౌత్‌వాలెస్‌లో వచ్చిన భారి వరదలను గూరించి తెలియజేయడం జరిగింది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అందరు సురక్షితముగా ఉ ఒడడానికి, వరద బాధితుల నష్టనివారణ చర్యల కోసం దుఆలు చేశారు.

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 24 ఆగష్టు 2021)

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఆస్ట్రేలియాకు చెందిన మజ్లిస్ అన్సారుల్లాహ్ జాతీయ స్థాయి కార్యవర్గ సభ్యుల ఆన్‌లైన్ భేటి.**

దివి: 6 మార్చి 2021వ తేదిన ఆస్ట్రేలియాకు చెందిన మజ్లిస్ అన్సారుల్లాహ్ జాతీయ స్థాయి కార్యవర్గ సభ్యులు మరియు ప్రాంతీయ ఖాయిదీన్‌లు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఆన్‌లైన్ సమావేశ భాగ్యాన్ని పొందారు. హుజూర్ అన్వర్ గారు ఈ సమావేశంను తమ కార్యాలయం (ఇస్లామాబాద్, టెలీఫోర్డ్) లో ఆసునులై ప్రారంభించారు. కార్యవర్గ సభ్యులు మాత్రం ఆస్ట్రేలియాలో ఉన్నటు వంటి మస్జిద్ బైతుల్ హుదా సిడ్ని యొక్క ఖిలాఫత్ ప్రాంగణం నుండి సమావేశమైయ్యారు. 65 నిమిషాల పాటు కొనసాగిన ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు వివిధ శాఖలను ఆధారం చేసుకొని వారి వారి కార్యవర్గ నివేధికలను సమర్పించారు. ఆ తరువాత ప్రశ్నల ద్వార హుజూర్ అన్వర్ నుండి మార్గదర్శకాలను, సూచనలను పొందారు.

సమావేశ ప్రారంభంలోనే హుజూర్ అన్వర్ గారు కోవిడ్ ఎలా ఉన్నది?. సమావేశానికి వచ్చిన వారు మాస్కులు ఎందుకు ధరించలేదు? అనే అంశాలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుకు ఒక సభ్యుడు “ హుజూర్ ఆస్ట్రేలియాలో కోవిడ్ చాలా వరకు అదుపులో ఉన్నది. చాలా వరకు ఆంక్షలను తొలిగించారు. మరో రెండు మూడు రోజులలో మిగిలిన ఆంక్షలను కూడ తొలిగించే ప్రయత్నంలో ఉన్నారు. అందుకే మాస్క్ ధరించలేదు” అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు దుఆ చేయించారు.

సమావేశ మధ్యలో హుజూర్ అన్వర్ గారు మజ్లిస్ అన్సారుల్లాహ్ సభ్యులు 5 పూటల నమాజ్‌ను క్రమం తప్పకుండా సలపాలని సూచించారు. హుజూర్ అన్వర్ మరల ఇలా అన్నారు: అన్సార్‌లు తమ భవిష్యత్తును గూర్చి చింతించుకోవాలి. ఇక్కడి అన్సార్‌లు నూటికి నూరు శాతం నమాజ్ సల్పువారు కావలెను. అన్సార్‌లు ఏమంటున్నారు. అన్సార్‌ల వయస్సు పెరుగుతుంది. కావున వారు ఇంకా చింతించవలసిన అవసరం ఉన్నది. ఒక కవి ఈ విధముగా వ్రాసాడు:

వక్త్‌కా పంచి ఉడ్తా జాయే – ఉమర్‌క సాయ ఘట్‌తా జాయే

అందుకే ఈ విషయాన్ని ఆలోచించినచో ఇంకా ఆందోళన చెందాలి. కావున అన్సార్‌లు చివరికి 5 పూటల నమాజ్‌లనైన క్రమం తప్పకుండా చదవాలి. అవకాశం ఉన్నవారు తప్పకుండా సామూహికముగా నమాజ్ సల్పుటకు ప్రాధాన్యతనివ్వాలి. ఒకవేళ వారి నమాజ్ సెంటర్ లేదా మస్జిద్ చాలా దూరంగా ఉన్నచో తమ తమ ఇళ్ళలో సామూహికముగా నమాజ్ చేసుకొను ఏర్పాట్లు చేయాలి. చివరికి వారి భార్య పిల్లలు నమాజ్ చదవడం కొనసాగించినచో తరువాత వచ్చే తరాల వారికి కూడ నమాజ్ సల్పే అలవాటు పడుతుంది. 5 పూటల నమాజ్‌ల, సామూహికముగా నమాజ్ సల్పడం, నమాజ్ యొక్క ప్రాధాన్యత వంటివి వారిలో జనిస్తాయి. ఇందుకు గాను ప్రత్యేకమైన కార్యాచరణను రూపొందించుకోవాలి. అదే విధముగా ఖుర్‌ఆన్ కరీం పారయణం చేయడం, ఖుర్‌ఆన్ కరీంను సూక్తుల అర్థాన్ని చదవడం వంటివి అలవాటు చేయాలి. ఇందుకోసం అన్సార్‌లకు ఢ్యూటిని అప్పగించాలి. వారి పిల్లలు నమాజ్‌లు చేస్తున్నారా? లేదా? ఖుర్‌ఆన్‌కరీంను చదువుచున్నారా? లేదా? అనే అంశాలను అన్సార్‌లు తమ ఇళ్ళలో పర్యవేక్షణ చేస్తుండాలి. ఇది కూడ అన్సార్‌ల బాధ్యతయే. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఏదైన ఒక ఉపదేశాన్ని ఇంట్లో వినిపించినచో దాని వలన శిక్షణ పరమైన జ్ఞానం మెరుగుపడుతుంది. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలం నుండి దూరముగా వెళ్ళుచున్నాము. కాలం కూడ దూరమవుచున్నది. కావున రాబోవు తరాల వారిని కాపాడుకోవడం కోసం మన పిల్లలకు సరైన క్రమ శిక్షణను ఇవ్వడం కూడ అన్సార్‌ల బాధ్యతయే అవుతుంది. అన్నింటికి మించిన బాధ్యత ఇది. ఒకవేళ నేడు అన్సార్‌లు ఈ తరాల వారిని కాపాడుకోలేక పోయినచో కొన్ని సంవత్సరాల తరువాత వచ్చే తరాల వారిని అదుపు చేయడం చాలా కష్టతరం అవుతుంది. ఆయా దేశాలలో ఉన్న వారందరు చివరికి ప్రపంచీకులుగానే మిగిలిపోతారు.

సమావేశం మధ్యలో కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుర్‌ఆన్ పారయణంను గూర్చి మరల శ్రద్ధను కల్పించారు. ఈ క్రమంలోనే మీ అన్సార్‌లు నూటికి నూరు మంది ఖుర్‌ఆన్ కరీంను చదవగల్గుతున్నారా? అని ప్రశ్నగా, అందుకు ఒక మిత్రుడు 3% అన్సార్‌లు చదవలేక పోతున్నారు అని హుజూర్ అన్వర్ కు సమాధానం ఇచ్చారు.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz